

www.vibharenews.com

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి
ఆళ్లగడ్డ
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి గురువారం 22-12-2022 సంపుటి : 04 సంచిక : 107 పేజీలు : 4 వెల : రూ 3-00

## పెత్తందారుల పిల్లలు మాత్రమే ఇంగ్లీష్ మీడియం చదవాలా?: సీఎం జగన్



బాపట్ల జిల్లా: పెత్తందారీ భావజాలం చూస్తుంటే బాధనిపిస్తుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. యడ్లపల్లిలో ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, కొందరు పెత్తందారులు తమ పిల్లల్ని ఇంగ్లీష్ మీడియంలో చదివిస్తారు. పేద పిల్లలకు ఇంగ్లీష్ మీడియం చదువులు చెప్పిస్తుంటే కోర్టులకు వెళతారు"అని అన్నారు. నా పుట్టినరోజు గురించి కాదు.. పుట్టిన బిడ్డ గురించి ఆలోచన చేస్తున్నానన్నారు."ఈ రోజు దేవుడి దయతో మరో మంచి కార్యక్రమానికి స్వీకారం చుట్టబోతున్నాం. ఆర్థిక స్థోమత వల్ల పిల్లలను చదివించుకోలేని తల్లిదండ్రుల బాధలను చూశా. తలరాతలు మారాలంటే చదువు ఒక్కటే మార్గం. పిల్లల భవిష్యత్‌ను ఉన్నతంగా తీర్చిదిద్దేలా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విప్లవానికి శ్రీకారం చుట్టాం. సమాజంలో ఉన్న అంతరాలు తొలగాలి. పేద విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం, డిజిటల్ విద్య అందకూడదనే పెత్తందారీ భావజాలం చూసి బాధ వేసింది. విద్యార్థులకు అందించే చదువులో సమానత్వం ఉండాలి. మంచి విద్యా విధానంతో పిల్లల తలరాతలు మారతాయి. భావి తరాల పిల్లల భవిష్యత్‌ను ఉన్నతంగా తీర్చిదిద్దాలన్నదే లక్ష్యం. చదువులో సమానత్వం ఉంటేనే ప్రతి కుటుంబం అభివృద్ధి" అని సీఎం జగన్ పేర్కొన్నారు."తెలుగు, ఇంగ్లీష్, హిందీతో పాటు దాదాపు 8 భాషల్లో పాఠ్యాంశాలు ఉంటాయి. పిల్లలకు మరింత సులువుగా పాఠాలు అర్థమయ్యేలా ట్యాబ్‌లు అందిస్తున్నాం. క్లాస్ టీచర్ చెప్పే పాఠశాలకు ఈ ట్యాబ్‌లు సపోర్ట్‌గా ఉంటాయి. పిల్లలు మంచి పేరు తెచ్చుకోవాలని తల్లిదండ్రులు కోరుకుంటారు. నా సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో పేద తల్లిదండ్రుల కష్టాలను చూశాను. మూడున్నరేళ్లలో ఎక్కడా వెనకడుగు వేయలేదు" అని సీఎం అన్నారు."పిల్లలకు నష్టం జరిగే కంటెంట్‌ను ట్యాబ్‌ల్లో తొలగించాం. విద్యార్థులకు ఇచ్చే ఒక్కో ట్యాబ్‌లో బైజూస్ కంటెంట్ విలువ రూ.32 వేలు. ట్యాబ్‌ల్లో బైజూస్ కంటెంట్ అప్‌లోడ్ చేసి అందిస్తున్నాం. రూ.686 కోట్ల విలువైన 5,18,740 ట్యాబ్‌లను ఉచితంగా పంపిణీ చేస్తున్నాం. నెట్‌తో సంబంధం లేకుండా పాఠ్యాంశాలు చూసే వెసులుబాటు కల్పించాం" అని సీఎం పేర్కొన్నారు."నా పుట్టిన రోజు నాడు నాకెంతో ఇష్టమైన చిన్నారుల భవిష్యత్తు కోసం చేస్తున్న మంచి కార్యక్రమంలో పలు పంచుకోవడం దేవుడు నాకిచ్చిన అదృష్టంగా భావిస్తున్నాను. మన పిల్లలు అంటే.. మన తర్వాత కూడా ఉండే మనం. పిల్లలు బాగుండాలని తమకన్నా కూడా బాగా ఎదగాలని, తమకన్నా మంచిపేరు ఇంకా తెచ్చుకోవాలని, ప్రతి తల్లీదండ్రీకూడా మనసారా కూడా కోరుకుంటారు. అలా కోరుకునే అనేక హృదయాలు రకరకాల కారణాల వల్ల అంటే తమ కులం వల్లనో, ఆర్థిక స్తోమత కారణంగానో సరిగ్గా చదివించుకోలేకపోతున్నామని వారు భావించినప్పుడు వారి మనస్సులు తల్లిడిల్లిపోతాయి. దీన్ని స్వయంగా నేను చూశాను." అని సీఎం అన్నారు.

### క్యాంప్ కార్యాలయంలో బర్త్‌డే వేడుకలు.. కేక్ కట్ చేసిన సీఎం జగన్



అమరావతి: తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీఎం జగన్‌ను వేద పండితులు ఆశీర్వదించారు. సీఎంతో కేక్ కట్ చేయించిన మంత్రులు.. శుభాకాంక్షలు తెలిపారు. సీఎం జగన్‌కు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు బర్త్‌డే విషెస్ చెప్పారు. సీఎం వైఎస్ జగన్ పుట్టిన రోజును పురస్కరించుకుని బుధవారం రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు ఇతర రాష్ట్రాలు, విదేశాల్లో భారీ ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా అన్ని నియోజకవర్గాల్లో మొక్కలు నాటడంతోపాటు అన్నదానం, వస్త్రదానాలు చేస్తున్నారు. అలాగే ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేపట్టారు.

### సంక్షేమ సారథి జగనన్న: మంత్రి రోజా

తాడేపల్లి: మహిళా పక్షపాతి.. సంక్షేమ సారథి జగనన్న అని మంత్రి ఆర్కే రోజా అన్నారు. బుధవారం ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ, సీఎం జగన్ పాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. జగన్ పాలన విలువలు, విశ్వసనీయతతో సాగుతోంది. తనకు ఓటేసిన వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పాలన చేస్తున్నారు. జగనన్న పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర నలమూలల క్రీడా పోటీలను నిర్వహించాం. మట్టిలో మాణిక్యాలను వెలికి తీస్తున్నాం. క్రీడా సంబరాలు పెట్టి రూ.50 లక్షలు ప్రైజ్ మనీ అందిస్తున్నాం. వారి టాలెంట్‌ని గుర్తించి ప్రోత్సాహిస్తున్నాం. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించారు. అందుకే రాష్ట్ర మంతటా పండుగలా జగన్ పుట్టిన రోజును జరుపుకుంటున్నారు" అని మంత్రి రోజా అన్నారు.




## ఒక రాష్ట్ర ప్రభుత్వం జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితికి వచ్చింది!



న్యూఢిల్లీ: ప్రతి ఒక్కరూ తాము అనుసరించే విధానాల్లో పారదర్శకత ఉందా? లేదా? అన్న విషయాన్ని గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఉచితాలపై ఇక్కడ చర్చకు తావేలేదని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. బుధవారం రాజ్యసభ్యలో ఆమె వివిధ అంశాలపై మాట్లాడారు. "ఒక రాష్ట్ర ప్రభుత్వం సమయానికి ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితికి వచ్చినట్లు మీడియాలో వార్తలు వచ్చాయి. దీంతో ఉద్యోగులంతా నిరసనకు దిగారు. సదరు ప్రభుత్వం నిధులన్నింటినీ దేశవ్యాప్తంగా భారీ ప్రకటనలకు ఖర్చు చేయడమే ఈ దుస్థితికి కారణం. రాయితీలు, ఉచితాలు సందర్భోచితంగా ఉండాలి. ఒకవేళ మీరు బడ్జెట్‌లో వాటిని పెడితే అందుకు తగిన విధంగా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలి. మీకు ఆదాయం ఉంటే డబ్బులు ఇవ్వొచ్చు. ఈ విషయంలో మీకెవరూ అభ్యంతరం చెప్పరు. విద్య, ఆరోగ్యం, రైతులకు పలు రాయితీలు వంటివి ఇవ్వడం న్యాయమైనవి." అని అన్నారు. తన మాటల్లో ఫలానా రాష్ట్రం అని నిర్మలా సీతారామన్ పేర్కొనలేదు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీతాలు ఇవ్వడం ఆలస్యం చేయడంతో ఉద్యోగులు ఆందోళన చేపట్టిన సంగతి తెలిసిందే."చట్టబద్ధమైన నిబంధనలతో కూడిన పారదర్శకతను మేము కోరుకుంటాం. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలు సైతం మాంద్యం పరిస్థితులు ఎదుర్కొంటున్నాయి. కొవిడ్ పరిస్థితులు, వాటి నియంత్రణకు అవి ఎంచుకున్న మార్గం.. మనం అనుసరించిన మార్గానికి పూర్తి భిన్నంగా ఉండటమే అందుకు కారణం. మన విధానాలతో ఆర్థిక వ్యవస్థను పునరుజ్జీవనం చేయడం ద్వారా సురక్షితంగా ఉన్నాం. అందుకే మాంద్యం కోరల్లో మనం చిక్కుకోలేదు. ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహ పథకాల ద్వారా ప్రైవేటు రంగం నుంచి పెట్టుబడులు భారీగా వస్తున్నాయి. ద్రవ్యోల్బణం విషయంలో ప్రభుత్వం అప్రమత్తంగా ఉన్నా, ప్రస్తుతం దాని చలనానికి ఇతర కారణాలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా చమురు, ఫెర్టిలైజర్స్ ధరల పెరుగుదల ప్రభావం ద్రవ్యోల్బణంపై పడుతోంది" అని నిర్మలా సీతారామన్ తెలిపారు. ఇటీవల కాలంలో నిరుద్యోగిత రేటు క్రమంగా తగ్గుతూ వస్తోందని ది పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే గణాంకాలు చెబుతున్నట్లు సీతారామన్ తెలిపారు. ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకాల ద్వారా అంకుర సంస్థలు ఆవిర్భవించి, ఆర్థిక వ్యవస్థలోకి పెట్టుబడులు పెరుగుతాయని తద్వారా ఉపాధి కల్పన జరుగుతోందన్నారు. ఇక స్థూల నిరర్థక ఆస్తులు 5.9శాతం తగ్గడం ద్వారా ఆరేళ్ల కనిష్టానికి చేరాయని వివరించారు. కార్పొరేట్ రంగానికి సంబంధించిన బ్యాలెన్స్ షీట్‌లో రుణాలు సైతం తగ్గుముఖం పట్టాయని అన్నారు. 2016 మార్చి నాటికి జీడీపీలో అత్యధికంగా 91.4శాతంగా ఉన్న రుణ రేటు జూన్ 2022 నాటికి 87.8శాతానికి తగ్గిందని నిర్మలా సీతారామన్ వివరించారు.

## ద్రవ్యోల్బణానికి అదే ప్రధాన కారణం: ఆర్బీఐ




ముంబై: దేశంలో ఈ ఏడాది తొలి నెలల్లో ద్రవ్యోల్బణం పెరుగుదలకు సరఫరాల సంబంధ సమస్యలే ప్రధాన కారణమని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) మంగళవారం విడుదల చేసిన ఒక బులెటిన్‌లో పేర్కొంది. అయితే ఇప్పుడు ఈ ప్రభావం క్షీణించిందని, తగ్గిన ద్రవ్యోల్బణం తీవ్రత నేపథ్యంలో వ్యవస్థలో డిమాండ్, వ్యయాలు భారీగా పెరుగుతున్నాయని బులెటిన్ వివరించింది. ద్రవ్యోల్బణం దిగివచ్చి, డిమాండ్ నిరంతరం కొనసాగే పరిస్థితులు కనిపిస్తున్నాయని వివరించింది. 2022 ఫిబ్రవరి తర్వాత ద్రవ్యోల్బణం పరిస్థితిని విశ్లేషించిన ఆర్‌బీఐ పేపర్ ప్రకారం, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ఫలితంగా ఏర్పడిన సరఫరాల వైపు సమస్యలు- రిటైల్ ద్రవ్యోల్బణాన్ని నవంబర్ వరకూ గడచిన 10 నెలల్లో ఆర్‌బీఐకి కేంద్రం నిర్దేశిస్తున్న 6 శాతానికి మించి పెంచాయి. అయితే నవంబర్ నెల్లో భారీగా 90 బేసిస్ పాయింట్లు తగ్గి 5.9 శాతంగా నమోదయిన సంగతి తెలిసిందే.'అటానమీ ఆఫ్ ఇన్‌ఫ్లేషన్' అన్న శీర్షికన రూపొందిన ఈ విశ్లేషణా పత్రం రాసిన బృందానికి ఆర్‌బీఐ డిప్యూటీ గవర్నర్ మైఖేల్ దేబబ్రత పాత్ర నేతృత్వం వహించారు. ద్రవ్యోల్బణం నిర్దేశిత 6 శాతం దాటి ఎందుకు పెరిగిందన్న అంశంపై ఆర్‌బీఐ ఇటీవలే కేంద్రానికి ఒక నివేదికను అందజేసింది. ఇది రహస్యంగా సమర్పించిన నివేదిక అని, దీనికి బహిర్గతం చేయడం జరగదని ఆర్‌బీఐ వర్గాలు పేర్కొన్నాయి. ద్రవ్యోల్బణం ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2022-23) సగటున 6.7 శాతంగా ఉంటుందని ఆర్‌బీఐ ద్రవ్య పరపతి విధాన కమిటీ (ఎంపీసీ) అంచనావేస్తోంది.

### ఢిల్లీలో ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు.. కేక్ కట్ చేసిన ఏపీ ఎంపీలు

న్యూఢిల్లీ: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఢిల్లీలోని ఏపీ భవన్‌లో ఘనంగా జరిగాయి. ఆంధ్రప్రదేశ్ ఎంపీలు విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు విజయసాయి రెడ్డి, మిథున్ రెడ్డి, భరత్, వంగా గీత, తలారి రంగయ్య, రెడ్డప్పా, మాధవ్, గురుమూర్తి, మాధవి, సంజీవ్, లావు శ్రీకృష్ణదేవరాయలు, శ్రీధర్, ఆర్. కృష్ణయ్య, ఏపీ భవన్ ఉద్యోగులు, అభిమానులు ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా? విజయసాయిరెడ్డి మాట్లాడుతూ.. భారత రాజకీయల్లో వైఎస్ జగన్‌ది ప్రత్యేక స్థానమని కొనియాడారు. ప్రతిపక్షాలు వ్యవస్థలను మేనేజ్ చేసి ఆయనని ఇబ్బంది పెట్టాయని, అయినా వాటిని సీఎం జగన్ సమర్థవంతంగా ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. ప్రజల సంక్షేమం కోసం నిబద్దతతో పని చేస్తున్నారని చెప్పారు.

## తెలంగాణను అభివృద్ధి చేసింది తెదేపానే: చంద్రబాబు

ఖమ్మం: తెదేపా అధినేత చంద్రబాబుకు ఖమ్మం జిల్లాలో ఘనస్వాగతం లభించింది. ఈ సందర్భంగా కూసుమంచి మండలం కేశవాపురంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని చంద్రబాబు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణను అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీ అని గుర్తు చేశారు. "ఖమ్మం జిల్లాను తీర్చిదిద్దాం. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌లో ఐటీ స్థాపించాం. అప్పట్లో సెల్‌ఫోన్ బువ్వ పెడుతుందా అని ఎగతాళి చేశారు. ఇప్పుడు సెల్‌ఫోన్ లేకుండా భార్యాభర్తలు కూడా ఉండలేరు. ఎన్టీఆర్ తెలుగుజాతి గౌరవాన్ని నిలబెట్టారు. తెలుగు ప్రజలకు ఆయన ఒక ధైర్యం. ఆయన విగ్రహం ముందు తీసుకున్న ఏ సంకల్పం అయినా నెరవేరుతుంది. త్వరలో దివంగత నేత 100వ పుట్టినరోజు ఘనంగా జరపనున్నాం. తెదేపా స్థాపించి 40ఏళ్లు కావస్తోంది. తెలుగు వాళ్లు ఎక్కడ ఉన్నా వారి అభివృద్ధి కోసం పనిచేసే పార్టీ తెదేపా. అది తెలంగాణ అయినా, ఆంధ్రప్రదేశ్ అయినా. మీ అభిమానాన్ని గుర్తుంచుకుంటా" అని చంద్రబాబు తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి తెదేపా శ్రేణులు భారీగా తరలివచ్చి చంద్రబాబుకు స్వాగతం పలికారు.



### రుషికొండపై మేమే కమిటీని నియమిస్తాం: హైకోర్టు

అమరావతి: రుషికొండపై క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను పరిశీలించేందుకు తామే కమిటీని నియమిస్తామని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. అనుమతికి మించి తవ్వకాలు జరుపుతున్నారంటూ తెదేపా ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, జనసేన కార్పొరేటర్ మూర్తియాదవ్ దాఖలు చేసిన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానం విచారణ జరిపింది. కమిటీపై ఉన్న అభ్యంతరాలను అఫిడవిట్ రూపంలో దాఖలు చేయాలని పిటిషనర్లకు కోర్టు ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను రేపటికి వాయిదా వేసింది. రుషికొండపై తవ్వకాలు, నిర్మాణ భవనాలపై క్షేత్రస్థాయిలో పరిశీలనకు కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ, సర్వే ఆఫ్ ఇండియా అధికారులతో కమిటీ వేయాలని గతంలో హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఆ కమిటీ క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. అయితే కమిటీలో ముగ్గురు రాష్ట్ర ప్రభుత్వ అధికారులను సభ్యులుగా చేర్చడంపై పిటిషనర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వ అధికారులను కమిటీలో సభ్యులుగా ఎలా నియమిస్తారని కేంద్రాన్ని హైకోర్టు ప్రశ్నించింది. తాజాగా కమిటీ సభ్యుల నియామకాన్ని సమర్థిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం హైకోర్టుకు తెలిపింది. దీనిపై అసహనం వ్యక్తం చేసిన ధర్మాసనం.. పిటిషన్‌పై విచారణ జరిపి కమిటీని తామే నియమిస్తామని స్పష్టం చేసింది.

## వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో సీఎం జగన్ బర్త్‌డే వేడుకలు

అమరావతి: తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్వమత ప్రార్థనలతో సీఎం పుట్టినరోజు వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా 500 కిలోల కేక్‌ను పార్టీ నేతలు కట్ చేశారు. పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి, మంత్రి జోగి రమేష్, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, లక్ష్మీపార్వతి కార్పొరేషన్ల ఛైర్మన్లు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు హాజరయ్యారు. ఢిల్లీలోని ఏపీ భవన్‌లో సీఎం జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ఎంపీలు విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. ఎంపీలు విజయసాయి రెడ్డి, మిథున్ రెడ్డి, భరత్, వంగా గీత, తలారి రంగయ్య, రెడ్డప్పా, మాధవ్, గురుమూర్తి, మాధవి, సంజీవ్, లావు శ్రీకృష్ణదేవరాయలు, శ్రీధర్, ఆర్. కృష్ణయ్య, ఏపీ భవన్ ఉద్యోగులు, అభిమానులు ఈ వేడుకలో పాల్గొన్నారు.



# సంపాదకీయం

గురువారం 22-12-2022

## రెవెన్యూ, రిజిస్ట్రేషన్ లదే అగ్రస్థానం

రెండు తెలుగు రాష్ట్రాల్లో అవినీతి ఎలా ఉంది? సామాన్యుడు ప్రభుత్వ కార్యాలయానికి వెళ్తే అధికారుల ప్రవర్తన ఎలా ఉంది? అవినీతికి ప్రధానకారకులు ఎవరు? వంటి పలు అంశాలపై యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సభ్యులతో సర్వే నిర్వహించింది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని 36 జిల్లాల్లో అవినీతి, అధికారుల అవినీతి, నాయకుల పనితీరుపై ప్రజాభిప్రాయ సేకరణ సర్వేలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ వలంటీర్లు చేసిన ఆన్ లైన్, ఆఫ్ లైన్ సర్వేలో వేలాది మంది పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఈ సర్వేలో గ్రామం, పట్టణం, నగరంలో అన్ని వర్గాల వారిని కలిశారు. యువతీ యువకులు, మహిళలు, రైతులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ముఖాముఖీతో పాటు, ఆన్ లైన్ ద్వారా చేసిన సర్వేలో మొత్తం 20,211 మంది పాల్గొన్నారు. తెలుగు రాష్ట్రాల్లో అవినీతి పెరుగుతున్నది. ప్రతి వ్యక్తి లంచం ఇవ్వనిదే ఏ పనీ కాదన్న అభిప్రాయాని కొచ్చారు. అధికారిక కార్యకలాపాలన్నీ మధ్య దళారులతోనే నడుస్తున్నాయంటున్నారు. యూత్ ఫర్ యాంటీ కరప్షన్?అనే సంస్థ మంగళవారం హైదరాబాద్‌లో రిలీజ్ చేసిన సర్వే రిపోర్టు ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్?లో అవినీతి బాగా ఉన్నదని 94 శాతం మంది అభిప్రాయపడ్డారు. అలాగే వివిధ శాఖల్లో అధికారుల పనితీరు ఎలా ఉందని అడిగితే బాగా లేదంటూ 81 శాతం మంది చెప్పారు. ఏ పని కోసం వెళ్లినా బ్రోకర్ల ద్వారానే నడుస్తున్నదని స్పష్టమైంది. యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ పది సంవత్సరాల నుంచి సమాజంలో మార్పు కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నది. సమాచార హక్కు చట్టాన్ని ఆయుధంగా మార్చుకొని అవగాహన కార్యక్రమాలతో పాటు, గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయిలో పాలనలో జరిగే ప్రతి అంశాన్ని సాధ్యమైనంత మేరకు ప్రజలకు తెలిసే ప్రయత్నం చేస్తున్నది. నిజాయితీ అధికారులను, నాయకులను గుర్తించి వారిని సత్కరిస్తూ వారికి అండగా ఉంటున్నది. గ్రామాలను మార్చే దిశగా గ్రామాభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేసిన ఉత్తమ సర్పంచులను నేటి సమాజానికి పరిచయం చేసే ప్రయత్నం చేస్తున్నది. రెండు తెలుగు రాష్ట్రాల్లో అవినీతి ఉందా అనే ప్రశ్నకు 55 శాతం ప్రజలు చాలా ఉందని, 39.3శాతం ఉందని సమాధానమిచ్చారు. లంచం ఇవ్వకపోతే ఎలాంటి పనులు కావడం లేదని 47.9 శాతం మంది ప్రజలు తెలుపగా, 28.4 శాతం ప్రజలు ఇబ్బంది పెడుతున్నారని చెప్పారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల పనితీరు అధ్వానంగా ఉందని 50.2 శాతం మంది చెప్పగా, అస్సలు బాగా లేదని 31.3 శాతం చెప్పారు. నిజాయితీగా పనిచేసే అధికారులు మీ ప్రాంతంలో ఉన్నారా అన్న ప్రశ్నకు అత్యధికంగా 20 శాతం లోపే ఉన్నారని 54 శాతం మంది ప్రజలు తమ సర్వేలో తెలిపారు. బ్రోకర్ల వ్యవస్థ ద్వారానే అవినీతి పెరగడానికి ప్రధాన కారణమని 50 శాతం తెలిపారు. అవినీతి నిర్మూలన కోసం యాంటీ కరప్షన్ బ్యూరో విజిలెన్స్ కమిషన్ వంటి వాటిపై ప్రజాభిప్రాయ సేకరణ తీసుకోగా అనేక మంది వీటిపై నమ్మకాన్ని కోల్పోయినట్లు చెప్పారు. ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లినప్పుడు అధికారుల పనితీరు ఎలా ఉంటుంది, కనీసం గౌరవం ఇస్తున్నారా అని అడగగా 38.4 శాతం పట్టించుకోవడం లేదని, 21.3 శాతం దురుసుగా ప్రవర్తిస్తున్నారని చెప్పారు. మీ ప్రాంతంలో ఎమ్మెల్యే పనితీరు ఎలా ఉందని అడుగగా బాగా లేదని 64 శాతం మంది చెప్పారు. మీ ఎమ్మెల్యేపై అవినీతి, ఆరోపణలు ఉన్నాయా అని అడిగితే ఉన్నాయని 66 శాతం మంది చెప్పారు. మీ ఎమ్మెల్యే ప్రజలకు అందుబాటులో ఉంటున్నారా, లేదా అని అడుగగా ఉండడం లేదని 72 శాతం మంది చెప్పారు. 23 ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి ఎలా ఉందని ప్రశ్నించగా రెవెన్యూ మొదటి స్థానం, రిజిస్ట్రేషన్ రెండో స్థానం, పోలీస్ మూడో స్థానం, మున్సిపాలిటీ నాలుగో స్థానం, రాజకీయాలు ఐదో స్థానంలో నిలిచాయి.

## గోనె సంచుల కోసం రైతుల అవస్థలు

ఏలూరు, డిసెంబర్ 21,గోదావరి జిల్లాల్లో ధాన్యాన్ని కొనే వాళ్లు లేక రైతులు నానా అవస్థలు పడుతున్నారు. మొన్నటి దాకా మాండూస్ తుపాను ప్రభావంతో ధాన్యం తడిసి పోయింది. తర్వాత చినుకులు ప్రారంభమై పూర్తిగా రంగు మారింది. ఇటీవల ఎండలు కాస్తున్న సమయంలో ధాన్యం కాస్త ఆరుబెట్టుకొంటున్నారు. అయితే ఆరుదల ఎంత ఉన్నా ధాన్యాన్ని కొనే నాదుడు లేడు. దీంతో రైతులు లబోదిబోమంటున్నారు. ఆర్బీకేల వద్దకు వెళ్లి తమ ధాన్యం కొనండి బాబూ అంటూ రైతులు బ్రతిమాలుడుతున్నారు. అయినా ఫలితం శూన్యం. గోనె సంచులు లేవని వంకలు పెడుతున్నారు. దీంతో కొనే నాదుడు లేక రైతుల అల్లాడిపోతున్నారు. ధాన్యాన్ని కల్లాల్లోనే నిల్వ ఉంచి ఎవరు కొంటారా అంటూ నిరీక్షిస్తున్నారు. దీనికి తోడు గోదావరి జిల్లాల్లో దాళ్వా పంట పనులు ప్రారంభమయ్యాయి. అయితే రైతులు వద్ద పెట్టుబడులకు సొమ్ములు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. తొలకరి పంట తాలూకు ధాన్యం కొని సొమ్ములు ఖాతాల్లో వేసి ఉంటే అట్టే సమస్య ఉండేది కాదని అంటున్నారు. ఓ పక్కన తొలకరి ధాన్యాన్ని నిల్వ ఉంచుకోలేక, మరో ప్రక్కన దాళ్వా పంటకు పెట్టుబడులు లేక రైతులు గగ్గోలు పెడుతున్నారు.గోదావరి జిల్లాల్లో తొలకరి మాసూళ్లు పూర్తి అయ్యాయి. రైతులు ధాన్యాన్ని కల్లాల్లో నిల్వ ఉంచారు. అయితే కొనే నాధుడు లేక ఆర్తనాదాలు పెడుతున్నారు. పంట మాసూళ్ల ఆరంభంలో ధాన్యం కొద్దిగా కొనుగోలు ప్రారంభించి పెద్ద ఎత్తున కొంటామని బిల్డప్ ఇచ్చారు. దీంతో రైతులు నమ్మారు. త్వరిత గతిన ధాన్యాన్ని మాసూళ్లు చేశారు. ఆర్బీకేల వద్దకు వెళ్లి ధాన్యాన్ని కొనమని అడగడం ప్రారంభించారు. కానీ అధికారులు ముందుకు రావడం లేదు. అంతేగాక ఆదిలో కొన్న ధాన్యానికి సొమ్ములు కూడా వేయడం లేదు. ధాన్యం ఎందుకు కొనడం లేదని అడిగితే సంచులు లేవని, సమాధానం ఇస్తున్నారు. దీంతో అన్నదాతలు డీలా పడిపోతున్నారు. ఏటా షరా మామూలేనా అంటున్నారు.

గోదావరి జిల్లాల్లో? దాదాపుగా 8 లక్షల ఎకరాల్లో మాసూళ్లు పూర్తి చేసుకొని రైతులు ధాన్యం అమ్మడానికి సిద్ధంగా ఉన్నారు. ధాన్యాన్ని కల్లాల్లో నిల్వ ఉంచారు. చాలా చోట్ల రైతులకు నిల్వ ఉంచుకొనే సదుపాయం లేక ఆరుబయట రోడ్ల మీద నిల్వ ఉంచుకొంటున్నారు. దీంతో రైతులు చాలా అవస్థల పాలవుతున్నారు. కనీసం ఇప్పటి దాకా పది శాతం ధాన్యాన్ని కూడా అధికారులు కొనలేకపోయారు.వాస్తవానికి తొలకరి పంట ధాన్యం విక్రయిస్తే ఆయా సొమ్ములతో దాళ్వా పంటకు పెట్టుబడులు పెట్టడం ఆనవాయితీ. తొలకరి పంట ద్వారా వచ్చిన సొమ్ముల్లో మగతాలు, పంట రుణాలు పోగా, మిగతా సొమ్ములతో దాళ్వాకు పెట్టుబడులు పెడతారు. కానీ తొలకరి పంట సొమ్ములు అందక పోవడం వల్ల రైతుల చేతిలో చిల్లి గవ్వ లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. పెట్టుబడుల కోసం ప్రైవేటు అప్పులను ఆశ్రయిస్తున్నారు. అధిక వడ్డీలకు అప్పులు చేసి పెట్టుబడులు పెడుతున్నారు. దీంతో రైతులు ఆందోళనలో పడ్డారు.

## కరోనాతో ఇంటికే పరిమితమైన తల్లికూతుళ్లు

కాకినాడ, డిసెంబర్ 21, కరోనా.. ఈ పేరు వింటేనే చాలా మంది వణికిపోయారు ఒకప్పుడు. ఇప్పటికీ ఆ పేరు వింటే చాలా మంది కన్నీటి పర్యంతం అవుతున్నారు. ఎందుకంటే కరోనా సోకి వారు పడ్డ ఇబ్బందులు, తమ వాళ్లను పోగొట్టుకొని అనాథలు అయిన వారిలో ఇంకా కరోనా వైరస్ భయాలు పోలేదు. కానీ ఆ తల్లీ, కూతుళ్లకు ఇప్పటికీ కరోనా అంటే వెన్నులో వణుకు పుడుతోంది. అందుకే దాదాపు మూడేళ్ల నుంచి పడక గదిలోనే బంధీలుగా మారారు. బయటకు వస్తే కరోనా వచ్చి చనిపోతామంటూ ఇంట్లోంచి అడుగు బయట పెట్టకుండా చీకట్లోనే కాలాన్ని వెళ్లదీస్తున్నారు. ఈ వింత ఘటన కాకినాడ జిల్లాలో చోటు చేసుకుంది. కాకినాడ జిల్లా కాజులూరు మండలం కుయ్యేరు గ్రామానికి చెందిన తల్లి మణి, కూతురు భవాని కరోనా భయంతో బయటకి రావడమే మానేశారు. ఈ వింత ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దాదాపు మూడేళ్ల నుంచి బెడ్ రూంలో చీకట్లోనే ఉంటున్నారు. అయితే తల్లి మణి తీవ్ర అనారోగ్యం పాలవ్వగా ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు ఎంత ప్రయత్నించినా రాకపోవడంతో వైద్య సిబ్బంది వచ్చి వీరిని ఆసుపత్రికి తరలించే ప్రయత్నాలు చేశారు. అయినప్పటికీ వారు దుప్పటి ముసుగు లోనుంచి బయటకు రాకుండా బయట కరోనా ఉందని, తాము కరోనా వచ్చి చనిపోతామని చెబుతుండడం గమనార్హం. కరోనా భయం అనే మానసిక ఫోబియాతో వీరు ఇంటి ప్రధాన ద్వారం వద్దకు కూడా రాలేదని చెబుతున్నారు. 24 గంటలూ గదిలోనే బందీలుగా ఉంటున్నారని స్థానికులు అంటున్నారు.2020లో కరోనా మొదటి వేవ్‌లో కుయ్యేరులోని మణి, భవానీలు ఉంటున్న ఇంటి సమీపంలోనే ఒకరికి కరోనా సోకింది. అప్పట్లో కరోనా సోకిన ప్రాంతమంతా ఎవ్వరూ బయటకు రాకూడదని ప్రచారం జరగడంతో పాటు ఆప్రాంతం అంతా రాకపోకలు నిషేధించారు. దీంతో కరోనా భయంతో ఇంట్లో నుంచి బయటకు రావడం మానేశారు తల్లీకూతురు. మణి, భవానీలు అదే భయంతో ఆనాటి నుంచి ఇంట్లోనే ఉండడం మొదలు పెట్టారు. కరోనా భయం ఫోబియాగా మారి బయటకు వస్తే

కరోనా వచ్చి మరణిస్తామని బలంగా మనసులో నాటుకుపోవడంతో అక్కడకు ఎవ్వరు వెళ్లినా దుప్పట్లో ఉండే మాట్లాడుతూ కరోనా వస్తుంది, వెళ్లిపొమ్మని అంటున్నారని స్థానికులు చెబుతున్నారు.దాదాపు మూడేళ్ల నుంచి గదికే పరిమితిమైన తల్లీకూతుర్లు అనారోగ్యం పాలవ్వగా తల్లి మణి పరిస్థితి మరింత విషమించింది. దీంతో ఆమెను ఆసుపత్రికి తరలించేందుకు ప్రభుత్వ ఆరోగ్య సిబ్బంది వచ్చి ఎంత ప్రయత్నించినా వాళ్లు సహకరించలేదు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు.. స్థానికుల సాయంతో వారిని ఆసుపత్రికి తరిలించారు. అయితే తండ్రి వీరికి వండి పెట్టడం, లేదా బయట నుంచి ఆహారాన్ని తీసుకురావడం జరుగుతుండగా.. కరోనా తగ్గిపోయిందని చెబుతున్నప్పటికీ వారు బయటకు రాలేదని, వాళ్లే మెల్లిగా మారుతారని అనుకుంటున్నాని ఆయన చెప్పారు. అయితే ఆరోగ్యం బాగోకపోయినా వీరి పరిస్థితి మారకపోవడంతో చివరకు స్థానిక సర్పంచ్, పక్కింటి వారికి చెప్పానని తండ్రి తెలిపాడు.

## మోహన్ బాబు యూ టర్న్ వెనుక...



తిరుపతి, డిసెంబర్ 21, మోహన్ బాబు నటనలోనే కాదు.. వ్యవహార శైలిలోనూ తనదైన విలక్షణత ప్రదర్శిస్తారు. ఆయన ఏం మాట్లాడినా నిర్మొహమాటంగా ఉంటుంది. ఎవరో ఏదో అనుకుంటారని తన మనసులో మాటను చెప్పకుండా ఉండరు. అయితే ఆ నిర్మొహమాటం తరచుగా వివాదాస్పదం అవుతూ ఉంటుంది. దీంతో మోహన్ బాబును వివాదాలు వెతుక్కుంటూ వస్తాయా? మోహన్ బాబే వాటిని వెతుక్కుంటూ వెళతారా అన్న సంశయం ఆయన అభిమానుల్లోనే కాదు.. అందరిలోనూ తరచూ వ్యక్తం అవుతూ ఉంటుంది.నటుడిగా ఎన్నో విజయాలు అందుకున్న మోహన్ బాబు తన రాజకీయ ప్రస్థానంలో కూడా విజయాల బాటే పట్టారు. తెలుగుదేశం తరఫున ఒక సారి రాజ్యసభకు వెళ్లారు. ఆ తరువాత రాజకీయంగా ఏ మంత క్రియాశీలంగా లేరనే చెప్పాలి. తొలుత తెలుగుదేశంలో ఒకింత క్రియాశీలంగా వ్యవహరించినా.. ఆ పార్టీకి దూరమైన తరువాత జగన్ నేతృత్వంలోని వైసీపీలో చేరే వరకూ ఆయన రాజకీయంగా చురుకుగా లేరు. జగన్ అదికారంలోకి వచ్చిన తరువాత ఏదో పదవి రాకపోతుందా అని మూడున్నరేళ్లుగా చూస్తూనే ఉన్నా.. పదవి కాదు కదా, కనీస గుర్తింపు లేకుండా పోయిందన్న వేదన ఆయనలో గూడుకట్టుకందని అంటారు. ఈ నేపథ్యంలోనే ఆయన జగన్ పార్టీకి గుడ్ బై చెప్పి మళ్లీ తెలుగు దేశం గూటికి చేరతారన్న భావన కూడా రాజకీయ వర్గాలలో వ్యక్తమైంది.ఇందుకు తార్కాణంగా వారు ఇటీవల ఒక సందర్భంగా మోహన్ బాబు తెలుగుదేవం అధినేత చంద్రబాబునాయుడిని ఆయన ఇంటికి వెళ్లి మరీ కలవడాన్ని చెబుతున్నారు. అయితే తన కాలేజీ ఆవరణలో షిరిడీ సాయిబాబా విగ్రహావిష్కరణకు చంద్రబాబును ఆహ్వానించేందుకు వెళ్లినట్లు చెప్పారు అది వేరే విషయం. అయితే ఆ భేటీ మాత్రం అప్పట్లో సినీ, రాజకీయ వర్గాలలో సంచలనం సృష్టించింది. మొదటి నుంచీ తెలుగుదేశం పార్టీలో ఉన్న మోహన్ బాబు ఆ పార్టీ నుంచి రాజ్యసభ సభ్యత్వం కూడా పొందిన విషయం తెలిసిందే. అయితే ఆ తరువాత ఆయన తెలుగుదేశం పార్టీకి దూరమయ్యారు.2019 ఎన్నికలకు ముందు తిరుపతిలోని తన విద్యాసం స్థల్లో చదువుకున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ కోసం ఆందోళన చేశారు. తిరుపతిలో రాస్తారోకో, ధర్నా కూడా నిర్వహించారు. ఆ సందర్భంగా అప్పటి చంద్రబాబు సర్కార్ పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. అలా ఆయన జగన్ పార్టీకి దగ్గరయ్యారు. చివరికి ఆ పార్టీలో చేరారు. గత ఎన్నికల సమయంలో జగన్ పార్టీ తరఫున ప్రచారం కూడా చేశారు. అయితే వైసీపీ గెలిచి జగన్ ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన తరువాత పార్టీలో ఆయనకు వీసమెత్తు గౌరవం కానీ, ప్రాధాన్యత కానీ దక్క లేదు. దీంతో ఆయన కూడా నెమ్మది నెమ్మదిగా రాజకీయాలకు దూరంగా ఉంటూ వచ్చారు. మధ్యలో ఒక సారి ప్రధాని మోడీతో భేటీ అయినా ఆయన రాజకీయంగా క్రియాశీలంగా మాత్రం లేరు. అయినా ఆయనలో తాను వైసీపీ కోసం కష్టపడి పని చేసినా.. పార్టీ విజయం కోసం ప్రచారం చేసినా అధికారంలోకి వచ్చిన తరువాత జగన్ తనను నిర్లక్ష్యం చేయడం పట్ల మోహన్ బాబులో అసంతృప్తి గూడుకట్టుకుందని పరిశీలకులు అంటున్నారుఒక ప్రముఖ మీడియా సంస్థ అధినేతకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని మోహన్ బాబు చూచాయిగా బయటపెట్టారు కూడా. అప్పట్లో అంటే చంద్రబాబు హయంలో తన విద్యాసంస్థల్లో విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ రాలేదని రోడ్డెక్కిన మోహన్ బాబు.. ఇప్పుడు అంటే జనగ్ హయాంలో కూడా అదే పరిస్థితి ఉంది ఏం చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. అసలు మోహన్ బాబు తనకు టీటీడీ చైర్మన్ పదవి దక్కుతుందని ఆశించారని, అయితే జగన్ పట్టించు కోకపోవడంతో ఒకింత అసంతృప్తికి గురయ్యారనీ ఆయన సన్నిహితులు చెబుతారు. ఈ నేపథ్యంలోనే చిన్నవో చితకవో అలీ, పోసాని, సింగర్ మంగ్లిలకు పదవులిచ్చిన జగన్ మోహన్ బాబును పూర్తిగా విస్మరించడంతో రగిలిపోతున్నారని చెబుతున్నారు.ఈ క్రమంలోనే ఆయన అవకాశం కోసం ఎదురు చూస్తున్నారని అంటున్నారు. తాజాగా తిరుపతిలో జరిగిన విశాల్ సినిమా లాఠీ ప్రముష్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మోహన్ బాబు జగన్ సర్కార్ లక్ష్యంగా కొన్ని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారని అంటు న్నారు. నిజమే లాఠీ ప్రమోషన్ కార్యక్రమంలో మోహన్ బాబు ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల విషయంలో చేసిన వ్యాఖ్యల టార్గెట్ జగనేనని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఆ కార్యక్రమంలో తనకు పోలీసు అధికారులంటే గౌరవం అని చెబుతూనే వారు అధికారంలో ఉన్న వారి కోసమే పని చేస్తారని, సామాన్యుల గురించి పట్టించుకోరనీ అన్నారు.ఈ సందర్భంగా కూడా ఆయన తాను చేసిన వ్యాఖ్యలను నిర్మొహమాటం మాటున కవర్ చేసుకోవడానికి ప్రయత్నించారు. ఒక రాష్ట్రంలో అడ్మినిస్ట్రేటివ్ వ్యవస్థపై విమర్శలు చేయడమంటే ప్రభుత్వాన్ని విమర్శించడమే. తిరుపతిలో మోహన్ బాబు అదే చేశారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ సరిగా లేదనీ, అధికారులకు కొమ్ముకా యడమే పోలీసులు డ్యూటీగా భావిస్తున్నారనీ చెప్పకనే చెప్పారు.

## సమానత్వం కోసం పోరాడిన సాంఘిక విప్లవకారుడు పెరియార్

కడప సమాజంలోని కులమత లింగ వర్ణ వివక్షతకు వ్యతిరేకంగా సాంఘిక సమానత్వం ఆర్థిక సమానత్వం కోసం అలుపెరగని పోరాటం చేసిన సాంఘిక విప్లవకారుడు పెరియార్ ఇవి రామస్వామి అని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి చంద్ర అన్నారు బుధవారం సిపిఐ కార్యాలయంలో పెరియార్ రామస్వామి వర్ధంతి సందర్భంగా ఏఐవైఎఫ్ ఆద్వర్యంలో నిర్వహించే సదస్సు కరపత్రాలు విడుదల చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఈరోడ్ వెంకట రామస్వామి తమిళనాడులోని ఈరోడ్ పట్టణంలో 1879 సెప్టెంబర్ 17న జన్మించారు ఇ వి రామస్వామి చిన్నప్పటినుండి ఎవరు ఏమి చెప్పినా వెర్రిగా వినేవాడు కాదు ఎందుకు ? ఏమి? ఎలా? అని అడగటం అలవాటు పెద్దగా చదువుకోనప్పటికీ మత గ్రంథాలను నిశితంగా పరిశీలించి హేతువాద దృక్పథాన్ని అలవర్చుకున్నాడు స్వయం గౌరవ పోరాటాన్ని చేపట్టి దళితులు పీడితులు, మహిళల పక్షాన నిలబడి వారి హక్కుల కోసం చివరి శ్వాస వరకు పోరాడారన్నారు ప్రస్తుత సమాజంలో అనేక సమస్యలు పట్టిపీడిస్తున్నాయి ఒకవైపు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతుంటే మరోవైపు సాంకేతికతను ఉపయోగ పెట్టుకొని

### 23, 24న మూఢనమ్మకాలపై సదస్సులు.... ఏఐవైఎఫ్

అదే స్థాయిలో మూఢనమ్మకాలు పెంచి పోషించే వారి సంఖ్య పెరుగుతున్నది ఈ మూఢనమ్మకాల తో మనషు ప్రాణాలు కోల్పోతున్న సందర్భాలు అనేకం నరబలులు ,చేతబడి, బాణమతి , మంత్రాలు, అతీంద్రియ శక్తులు కలిగిన ఉంగరాలు అని చెప్పి సొమ్ము చేసుకునే బాబాలు స్వస్థత కుటుంబములలో కళ్ళు లేని వారికి కళ్ళు కాళ్లు లేని వారికి కాళ్లు వర్షాన్ని ఆపడం ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం దీని వలన ప్రజలు మానసికంగా ఆర్థికంగా నైతికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఉంది వీటిని ఎదుర్కొనేందుకు పెరియార్ వర్ధంతి సందర్భంగా మూఢనమ్మకాలు శాస్త్రీయ దృక్పథం అనే అంశంపై ఈ నెల 23, 24న ఏఐవైఎఫ్ అధ్వర్యంలో ఈ సదస్సు లు నిర్వహిస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి దస్తగిరి ద్రావిడ సురేష్ , నాయకులూ ప్రదీప్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి. వల రాజు నగర ఉపాధ్యక్షులు కే శివశంకర్ , మైనుద్దిన్ లు పాల్గొన్నారు

## 1308 స్కూళ్లకు సీబీఎస్ఈ అనుమతి

విజయవాడ, డిసెంబర్ 21, విద్యావిధానంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో సరికొత్త మార్పు తీసుకొస్తోంది. ఏపీ ప్రభుత్వ పాఠశాలల్లో సెమిస్టర్ విధానం తీసుకొస్తోంది. వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఇది అమల్లోకి రానుంది. సెమిస్టర్ విధానం తెస్తూ ఉత్తర్వులు జారీ చేసిందిఏపీ ప్రభుత్వం. ఒకటో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు రెండు సెమిస్టర్లు ఉంటాయి. పదో తరగతికి 2024-25 విద్యా సంవత్సరం నుంచి సెమిస్టర్ సిస్టమ్ అమలు చేయనున్నారు. ఈ మధ్య ప్రభుత్వ బడుల్లో సీబీఎస్ఈ సిలబస్ ప్రవేశ పెట్టాలని ప్రభుత్వం భావించింది. ఇప్పటికే పదో తరగతికి ఈ విధానం అమలు చేయనుంది. ఇప్పుడు మిగతా అన్ని తరగతులకు కూడా దీన్ని వర్తింపజేయనుంది. ముందుగా వెయ్యి ప్రభుత్వ బడుల్లో ఈ విధానం అమలు చేయనుంది. సీబీఎస్ఈ అనుమతి మేరకు 8వ తరగతి నుంచి సిలబస్ మారనుంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచే 8వ తరగతి విద్యార్థులంతా సీబీఎస్ఈ విధానంలో చదువుకోనున్నారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియాన్ని ప్రవేశ పెట్టిన ప్రభుత్వం... ఇప్పుడు సీబీఎస్ఈ సిలబస్‌ను ప్రవేశ పెట్టడమే కాకుండా సెమిస్టర్ సిస్టాన్ని కూడా తీసుకొస్తోంది. సీబీఎస్ఈ విధానాన్ని అమలు చేస్తే విద్యార్థులు అత్యున్నత ప్రమాణాలు అందుకోగలుగుతారని ప్రభుత్వం భావిస్తోంది. సీబీఎస్ఈ రూల్స్‌కు అనుగుణంగా ఉన్న 1308 బడులను గుర్తించిన ప్రభుత్వం అనుమతి కోసం బోర్డుకు పంపించింది. ఇందులో వెయ్యి సూల్స్‌ను షార్ట్ లిస్టు చేసింది సీబీఎస్ఈ బోర్డు. ఇప్పుడు ఆ వెయ్యి బడుల్లో సీబీఎస్ఈ సిలబస్ అమల్లోకి రానుంది. ఇందులో జిల్లా పరిషత్ స్కూళ్లు 417, మునిసిపల్ స్కూళ్లు 71, ఏపీ గురుకుల స్కూల్స్ 39, ఏపీ మోడల్ స్కూళ్లు 164, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు 352, సోషల్ వెల్ఫేర్ స్కూల్స్ 179, బీసీ వెల్‌ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్స్ 26, ఎస్టీ వెల్‌ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్స్ 45, ఆశ్రమ్ స్కూళ్లు 15 ఉన్నాయి. వీటి అనుమతుల కోసం రూ.5.88 కోట్లను ఏపీ ప్రభుత్వం సీబీఎస్ఈ బోర్డుకు చెల్లించింది. ఈ స్కూళ్లలో 2023-24 నుంచే ఎనిమిదో తరగతి నుంచి సీబీఎస్ఈ విధానాన్ని ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చింది. సీబీఎస్ఈ సిలబస్‌కు అనుగుణంగా బుక్స్ సరఫరా చేయనున్నారు. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో 64 చొప్పున, పార్వతీపురం మన్యం జిల్లాలో 40, విశాఖపట్నంలో 19, అనకాపల్లి జిల్లాలో 41, అల్లూరి సీతారామరాజు జిల్లాలో 35, కాకినాడ జిల్లాలో 33, కోనసీమ జిల్లాలో 12, తూర్పుగోదావరి జిల్లాలో 15, పశ్చిమగోదావరి జిల్లాలో 16, ఏలూరు జిల్లాలో 34, కృష్ణా జిల్లాలో 9, ఎన్టీఆర్ జిల్లాలో 27, గుంటూరు జిల్లాలో 11, బాపట్ల జిల్లాలో 21, పల్నాడు జిల్లాలో 66, ప్రకాశం జిల్లాలో 63, నెల్లూరు జిల్లాలో 40, చిత్తూరు జిల్లాలో 22, తిరుపతి జిల్లాలో 30, వైఎస్ఆర్ కడప జిల్లాలో 30, అన్నమయ్య జిల్లాలో 49, కర్నూలు జిల్లాలో 90, నంద్యాల జిల్లాలో 69, అనంతపురం జిల్లాలో 51, శ్రీసత్యసాయి జిల్లాలో 49 స్కూల్‌లలో సీబీఎస్ఈ సిలబస్?ను ప్రారంభించనున్నారు.

## ఉద్యోగ సంఘాల సంక్రాంతి డెడ్ లైన్


విజయవాడ, డిసెంబర్ 21, ఏపీ ప్రభుత్వ ఉద్యోగులు మరోసారి తమ వాయిస్ వినిపించారు. ప్రభుత్వానికి డెడ్ లైన్ పెట్టారు. తమ సమస్యలు పరిష్కరించకుంటే.. సమ్మె తప్పదని వార్నింగ్ ఇచ్చారు. జీతాల చెల్లింపు, ఆర్థికపరమైన విషయాల్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగుల నుంచి ఏపీ సర్కార్ కి ఎన్నో డిమాండ్లు విన వస్తున్నాయి. ఇప్పటికే ఉద్యోగుల సమస్యలపై మంత్రుల కమిటీ వేసింది ప్రభుత్వం. ఎప్పటికప్పుడు వారితో సంప్రదింపులు జరుపుతూనే వస్తోంది. పీఆర్సీ నుంచి అనేక సమస్యల పరిష్కారంలో మంత్రుల కమిటీ వన్ బై వన్ పరిశీలిస్తూ వస్తోంది. అయితే ఈ విషయంలో ఉద్యోగ సంఘాలు ఏమాత్రం సంతృప్తి చెందడం లేదు. దీంతో ప్రధాన సంఘాలు ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశాయి. ఏపీ జేఏసీ, ఏపీ జేఏసీ అమరావతి, ఏపీ ప్రభుత్వ ఉద్యోగ సంఘం నేతలు ప్రభుత్వంపై తమ ఆరోపణలు తీవ్రతరం చేస్తున్నారు. సంక్రాంతిలోగా తమ సమస్యలను పరిష్కరించకుంటే.. ఆందోళనలకు సిద్ధమంటున్నారు. ఈ దిశగా ఏపీ జేఏసీ అమరావతి అధ్యక్షుడు బోపరాజు కీలక ప్రకటన చేశారు. ప్రభుత్వం నుంచి రావల్సిన బకాయిలు రావడం లేదని ఆరోపించారు బోపరాజు. జీతాలు పెన్షన్లు ఆలస్యమవడాన్ని తీవ్రంగా ఖండించారాయాన.మరో ప్రధాన సంఘం ఏపీ జేఏసీ కూడా ఇదే బాటలో వెళ్తోంది. జనవరి లోపు తమ సమస్యలను పట్టించుకోకుంటే ఉద్యోగ జేఏసీ సమ్మెకు వెళ్తుందని ప్రకటించారు ఏపీ జేఏసీ అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు. జీతాల విషయంలో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నామనీ, చీఫ్ సెక్రటరీ ఇచ్చిన హామీలు, నీటి మీద రాతలయ్యాయని అన్నారాయన. ఉద్యోగులు దాచుకున్న డబ్బు కూడా ప్రభుత్వం వాడుకోవాలని చూస్తోందని ఆరోపించారు బండి శ్రీనివాసరావు.అయితే ఉద్యోగుల పట్ల ప్రభుత్వం ఎప్పుడూ సానుకూలంగా ఉంటుందని చెప్పుకొచ్చారు ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి. ఎప్పటికప్పుడు ఉద్యోగ సంఘాల నేతలతో చర్చించి సమన్వయం దిశగా ముందుకెళ్తున్నామని అన్నారాయన. ఉద్యోగులు తిరిగి సమ్మెకు వెళ్లే పరిస్థితి రాకుండా చక్కదిద్దుతామంటున్నారు సజ్జల. ఇటు ఉద్యోగులు అటు ప్రభుత్వం ఎవరి వాదనలు వారు వినిపిస్తున్నారు. ఉద్యోగ సంఘాల సంక్రాంతి డెడ్ లైన్ పని చేస్తుందా? లేక మరో మారు ఆందోళన తప్పదా? తేలాల్సి ఉంది.

# చల్లా ఫ్యామిలీ నుంచి రంగంలోకి శ్రీ లక్ష్మి

కర్నూలు, డిసెంబర్ 21, బనగానపల్లె వైసీపీలో రాజకీయం రంగులు మారుతోంది. వచ్చే ఎన్నికల్లో కొత్త వ్యక్తి బరిలో ఉంటారని.. సిట్టింగ్ ఎమ్మెల్యేకు మరో పదవిచ్చి బుజ్జగిస్తారని టాక్ నడుస్తోంది. ఈ విషయంలో అధిష్ఠానం మూడ్ ఏంటో కానీ.. పార్టీ శ్రేణులు మాత్రం ఒక్కటే చెవులు కొరుక్కుంటున్నాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాలో రాజకీయంగా ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకుంది చల్లా రామకృష్ణారెడ్డి కుటుంబం. బనగానపల్లెలో ఆ ఫ్యామిలీకి బలమైన వర్గమే ఉంది. రామకృష్ణారెడ్డి టీడీపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి 3సార్లు ఎమ్మెల్యేగా చేశారు. వైసీపీలో ఎమ్మెల్సీగా ఉన్నారు. ఆయన ఆకస్మిక మరణంతో ఎమ్మెల్సీ పదవిని రామకృష్ణారెడ్డి కుమారుడు చల్లా భగీరథరెడ్డికి ఇచ్చారు. భగీరథరెడ్డి సైతం రెండు నెలల క్రితం పదవిలో ఉండగానే ఆకస్మికంగా కాలం చేశారు. దీంతో చల్లా కుటుంబం నుంచి బలమైన రాజకీయ నాయకులు ఇక ఎవరూ లేరని అనుకుంటున్న తరుణంలో భగీరథరెడ్డి భార్య శ్రీలక్ష్మి నేనున్నాను అని చురుకైన పాత్ర పోషిస్తున్నారు. శ్రీలక్ష్మి అవుకు జడ్పీటీసీగా ఉన్నప్పటికీ పెద్దగా జనాల్లోకి వచ్చింది లేదు. శ్రీలక్ష్మి యాక్టివ్ కావడం చల్లా వర్గానికి సంతోషం తీసుకొచ్చింది. పనిలో పనిగా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఆమె పోటీ చేస్తారనే చర్చ ఊపందుకుంటోంది. అదే బనగానపల్లె వైసీపీ రాజకీయాలను వేడెక్కిస్తోంది. భగీరథరెడ్డి మరణంతో ఆయన ఎమ్మెల్సీ పదవి ఖాళీగానే ఉంది. పరామర్శించేందుకు వచ్చిన సమయంలో సీఎం జగన్.. చల్లా కుటుంబ సభ్యులతో చాలాసేపు మాట్లాడారు. చల్లా ఫ్యామిలీ రాజకీయ భవితవ్యంపై మాట్లాడి సమన్వయం చేసే బాధ్యతను మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి అప్పగించినట్టు తెలుస్తోంది. శ్రీలక్ష్మికే ఎమ్మెల్సీ పదవి ఇస్తారని భావించారట. అయితే వైసీపీ అధిష్ఠానం ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఆమె మాత్రం వైసీపీ అధిష్ఠానం ఆదేశిస్తే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధ పడుతున్నారనే ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం బనగానపల్లె ఎమ్మెల్యేగా కాటసాని రామిరెడ్డి ఉన్నారు. ఆయన్ని కాదని శ్రీలక్ష్మికి పార్టీ టికెట్ ఇస్తుందా? అయితే అందుకు దారితీసే అంశాలేంటి అని పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఎమ్మెల్యే కాటసాని అనుచరులపై అక్రమ మైనింగ్, భూ ఆక్రమణల ఆరోపణలు ఉన్నాయి. అవి వైసీపీ అధిష్ఠానం దృష్టికి కూడా వెళ్లాయట. అందుకే వచ్చే ఎన్నికల్లో కాటసానికి టికెట్ ఇస్తారా లేదా అనే చర్చ సాగుతోంది. కొత్తవారికి ఛాన్స్ ఇస్తారని అనుకుంటున్నారట. ఇదే సమయంలో పార్టీ పెద్దల దృష్టి శ్రీలక్ష్మిపై పడిందని చెబుతున్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో ఉన్న పరిస్థితులు రాజకీయంగా తన ఎదుగుదలకు ఉపయోగపడతాయని ఆమె కూడా భావిస్తున్నారట. చల్లా కుటుంబానికి ఉన్న ప్రాధాన్యం.. సింపతి శ్రీలక్ష్మికి కలిసి వస్తాయని కూడా మరికొందరు ఆ చర్చను ముందుకు తీసుకెళ్తున్నారట. అదే జరిగితే.. ఎమ్మెల్యే కాటసానికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి బుజ్జగిస్తారని టాక్. ఆ పదవి తీసుకోవడానికి ఎమ్మెల్యే సిద్ధంగా ఉన్నట్టు చెవులు కొరుక్కుంటున్నారట.

# నేడు జాతీయ గణిత దినోత్సవం

## -గణితశాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి నేడు



అపారమైన మేధస్సుతో భారతదేశపు కీర్తిని ప్రపంచ గణిత శిఖరాలపై ఎగురవేసిన మహాగణిత శాస్త్రవేత్త మన శ్రీనివాస రామానుజన్. 1887 డిసెంబర్ 22న తమిళనాడులోని ఉత్తర అర్కాట్ జిల్లా ఈరోడ్‌లో ఓ నిరుపేద కుటుంబంలో పుట్టాడు. ఆయన తలిదండ్రులు కోమలమ్మాళ్, శ్రీనివాస అయ్యంగార్. పన్నెండేళ్ల వయసులోనే అసాధారణ బాలునిగా గుర్తింపు పొందిన రామానుజన్ 'ఆయిలర్' సూత్రాలు, త్రికోణమితికి చెందిన అనేక సమస్యలను స్వయంగా సాధించాడు. రామానుజన్‌లోని తెలివితేటలను బయటకు తీసుకువచ్చిన గ్రంథం కార్ రాసిన 'సినాప్సిస్', అందులో ఆల్‌జీబ్రా, అనలిటికల్ జామెట్రీ వంటి విషయాల మీద దాదాపు 6165 సిద్ధాంతాలున్నాయి. వీటి నిరూపణలు చాలా కష్టంగా ఉండేవి. పెద్ద పెద్ద ప్రొఫెసర్‌లు సైతం ఎన్నో పుస్తకాలు రిఫర్ చేసినా అర్థం చేసుకోలేకపోయిన సూత్రాలకు రామానుజన్ ఎటువంటి పుస్తకాలను తిరగేయకుండా వాటి సాధనలను అలవోకగా కనుక్కునేవాడు. అప్పటికే అందులో చాలా సమస్యలు నిరూపించబడ్డాయన్న విషయం తెలియకపోవడంతో వాటిని తన పద్ధతితో సాధించాడు. కుంభకోణం గవర్నమెంటు కాలేజీలో చేరిన రామానుజన్ ఎఫ్.ఎ. పరీక్ష తప్పాడు. తర్వాత మద్రాస్‌లోని పచ్చయ్యప్ప కాలేజీలో చదువుకు చేరాడు. అక్కడ గణితోపాధ్యాయునిగా ఉన్న ఎన్.రామానుజాచారి సమస్యలను కఠినంగా చెప్తుంటే, రామానుజన్ వాటిని తనదైన రీతిలో తక్కువ సోపానాలతో సాధించే వాడు. రామానుజన్ ప్రతిభను గమనించిన ప్రొఫెసర్ సింగారవేలు ముదలియార్, రామానుజన్‌తో కలిసి మ్యాథమెటికల్ జర్నల్స్‌లో క్లిష్టమైన సమస్యలను చర్చించి సాధిస్తుండేవారు. తర్వాత రామానుజం 1909లో జానకి అమ్మాళ్‌ను పెళ్లి చేసుకున్నాడు. మ్యాజిక్ స్క్వేర్స్, కంటిన్యూడ్ ఫ్రాక్షన్స్, ప్రధాన సంఖ్యలు, పార్టిషన్ ఆఫ్ నంబర్స్, ఎలిప్టిక్ ఇంటిగ్రల్స్ వంటి విషయాలపై పరిశోధనలు కొనసాగించేవాడు. 1913లో మద్రాస్ పోర్ట్‌ట్రస్ట్‌కు వచ్చిన ప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త డా?వాకర్ రామానుజన్ పరిశోధనలు చూసి ఆశ్చర్యపోయి, రామానుజన్ కనుగొన్న 120 పరిశోధనా సిద్ధాంతాలను ఆ కాలంలో ప్రసిద్ధుడైన కేంబ్రిడ్జి ప్రొఫెసర్ గాడ్ ఫ్రెహెరాల్డ్ హార్డి (1877-1947)కి పంపాడు. ఉన్నతస్థాయి గణితజ్ఞుడు రాయగల ఆ ఫలితాలను చూసి వెంటనే రామానుజన్‌ను జి.హెచ్.హార్డీ కేంబ్రిడ్జి యూనివర్శిటీకి ఆహ్వానించారు. అక్కడ రాత్రనకా, పగలనకా గణితం పైనే ఏకాగ్రత పెట్టి కొత్త సిద్ధాంతాలను కనిపెట్టాడు రామానుజన్. ఫిబ్రవరి 28, 1918లో 'ఫెలో ఆఫ్ ద రాయల్ సొసైటీ' గౌరవం పొందిన రెండవ భారతీయుడిగా, 1918 అక్టోబర్‌లో 'ఫెలో ఆఫ్ ద ట్రినిటీ కాలేజ్' గౌరవం పొందిన మొదటి భారతీయుడిగా చరిత్రకెక్కాడు. 1919 మార్చిలో భారతదేశానికి తిరిగి వచ్చాడు. మనదేశ ఔన్నత్యాన్ని జగతికి చాటిన రామానుజన్, అనారోగ్య కారణంగా చివరకు ఏప్రిల్ 26, 1920న అస్తమించాడు. అప్పటికి ఆయన వయసు 33. చివరిదశలో 'మ్యాజిక్ స్క్వేర్', 'ప్యూర్ మాథ్స్‌కు చెందిన నంబర్ థియరీ', 'మాక్ తీటా ఫంక్షన్స్' చాలా ప్రసిద్ధి పొందాయి. వీటి ఆధారంగా ఆధునికంగా కనుగొన్న స్ట్రింగ్ థియరీ, క్యాన్సర్ పరిశోధనలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని 1986-87 రామానుజన్ శతజయంతి ఉత్సవాల్లో గణిత శాస్త్రవేత్తలు ప్రకటించారు. రామానుజన్ నోటు పుస్తకాలపై, గణిత సిద్ధాంతాలపై రామానుజన్ ఇనిస్టిట్యూట్‌లో, అమెరికాలోని 'ఇలినాయిస్' యూనివర్సిటీలో నేటికీ రీసెర్చ్ జరుగుతోంది. గణితశాస్త్రంలో ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయన పుట్టినరోజును 'జాతీయ గణిత దినోత్సవం'గా ప్రకటించింది.

# జగన్ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం

బేతంచెర్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి జన్మదినని పురస్కరించుకొని బేతంచర్ల పట్టణంలోని పోలీస్ గ్రౌండ్స్ ఆవరణలో రక్తనాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎం.పీ.పీ నాగభూషణం, రెడ్డి నగర పంచాయతీ చైర్మన్ సి.హెచ్. చలం రెడ్డి హాజరై చలం రెడ్డి రక్తదానం చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు మూర్తి జావలి, గుని నాగరాజు, కాజా, పిట్టల జాకీర్, కిరణ్, సీ.ఐ ప్రీతం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ రమేష్ బాబు, అధిక సంఖ్యలో యువ నాయకులు పాల్గొన్నారు.

# అధికార పార్టీ నాయకుల అండదండలతోనే భూకబ్జాలు

మదనపల్లె అధికార పార్టీ నాయకుల అండదండలతోనే భూకబ్జా దారుల రెచ్చి పోతున్నారని సి పి ఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ అన్నమయ్య జిల్లా నాయకులు మావులూరి విశ్వనాథ్ అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు పోరెడ్డి రమణారెడ్డి లు అన్నారు బుధవారం మదనపల్లె. సి పి ఐ (ఎం ఎల్). న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా కూడా ప్రభుత్వ స్థలాలు భూములు వందల వేల ఎకరాల అన్యాక్రాంతం. అవుతున్నా కూడా ప్రభుత్వ అధికారులు తీరు చూసి చూడనట్లు వ్యవహరించు తున్నారన్నారు అధికార పార్టీ నాయకుల తాన అంటే రెవిన్యూ అధికారులు తందాన అంటున్నార న్నారు ఇల్లు లేని పేద ప్రజల రెవిన్యూ అధికారుల చుట్టూ తిరిగి నా. వారి కి న్యాయం జరగదని అదే భూ కబ్జా దారులకు మాత్రం కోట్ల ఆ స్తులు రాత్రి కి రాత్రే పోర్జరీ సంతకాల తో న్యాయం జరుగుతుందని వారు అన్నారు మదనపల్లె లో ఫీనుగుల కుంట కబ్జా కు గురైతే అధికారుల కు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారన్నారు అంతేకాకుండా నట్ట నడి ఒడ్డున. ఆర్ టీ సి. బస్టాండ్ వద్ద ప్రభుత్వ స్థలాలు కబ్జా కు గురైన్నాయన్నారు జిల్లా యంత్రాంగం అప్రమతమై ప్రభుత్వ స్థలాలను భూముల కాపాడాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం నాయకులు అంజినేయులు మహేశ్ తది తర్లు పాల్గొన్నారు.

# వంకెల సోదరుల తిరుమల పాదయాత్ర

బద్వేలు వంకెల సోదరులు తిరుమలకు పాదయాత్ర చేపట్టారుశ్రీ వెంకటేశ్వర స్వామి భక్తితో వారు ఈ పాదయాత్ర చేపట్టడం జరిగింది బద్వేల్ మండలం వైకాపా నాయకుడు వంకెల పెద్ద పోలిరెడ్డి ఆయన సోదరుడు సర్పంచ్ జయరాం రెడ్డి మరో 10 మంది భక్తులు పవిత్రంగా స్వగ్రామం నుంచి ఈ పాదయాత్ర చేపట్టారు పది రోజులు పాటు ఈ పాదయాత్ర సాగుతుంది పాదయాత్ర పొడుగున ఎంతోమంది నాయకులు భక్తులు సాదరంగా వారికి స్వాగతం పలికారు సోమవారం రాత్రి ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయంలో వీరంతా బసవేశారు శ్రీ వెంకటేశ్వర స్వామి పై ఉన్న భక్తి తో ఈ పాదయాత్ర చేపట్టినట్లు పెద్ద పోల్ రెడ్డి సర్పంచ్ జయరాం రెడ్డి తెలిపారు వీరి పాదయాత్రకు గ్రామ గ్రామాన భక్తులు నీరాజనాలు పలుకుతున్నారు

## సీయం పుట్టిన రోజు సందర్భంగా మేగా రక్తదాన శిబిరం

నంద్యాల రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నంద్యాల శాసనసభ్యులు శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి ఆదేశాల మేరకు వై ఎస్ ఆర్ సి పి నాయకులు బుధవారం టెక్కే మార్కెట్ యార్డ్ నందు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేశారు. ముఖ్యంగా యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం క్రీడలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ పి పి మధుసూదన్ రెడ్డి ,మున్సిపల్ చైర్ పర్సన్ మా బున్నీసా, బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, రాష్ట్ర దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్ ,ఏపీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి ,నంద్యాల మండలం జడ్పిటిసి గోకుల్ కృష్ణారెడ్డి, నంద్యాల మండల ఎంపీపీ శెట్టి ప్రభాకర్, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, రాష్ట్ర ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ రవి కృష్ణ ,డాక్టర్ రాకేష్ రెడ్డి ,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు విజయ శేఖర్ రెడ్డి, శిధం శివరాం ,వైఎస్ఆర్సిపి నాయకులు నెరవాటి సత్యనారాయణ ,పోలూరు మహేశ్వరరెడ్డి ,ఐలూరు బసవేశ్వర రెడ్డి లీగల్ సెల్ ధ్యక్షుడు రామసుబ్బయ్య, దాల్మిల్ అమీర్ భాష, రెడ్ క్రాస్ దస్తగిరి, నంద్యాల మున్సిపాలిటీ కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు వార్డు ఇన్చార్జిలు పాల్గొన్నారు.



# త్యాగయ్యలు... రెడీ కావాల్సిందేనా

విజయవాడ, డిసెంబర్ 21, రాజకీయాలు ఎప్పటికప్పుడు మారుతుంటాయి. ప్రజల మూడ్ కూడా ఎప్పుడూ ఒకలా ఉండదు. రాజకీయాల్లో ఒక పార్టీ గెలవడానికి అనేక కారణాలు ఉంటాయి. అవి పలానా అని చెప్పలేం కానీ ఏపీలో మాత్రం కులం ప్రముఖ పాత్ర పోషిస్తుంది. వైసీపీ ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీల్చనని పవన్ సత్తెనపల్లిలో మరోసారి రిపీట్ చేశారు. 2014 లో మాదిరి కూటమి లేకపోవడం వల్లనే 2019లో ఓటమి పాలయ్యామని తెలిపారు. అంటే 2014 లో టీడీపీ, బీజేపీ, జనసేన కలసి ఒక కూటమిగా ఏర్పడతాయని ఆయన పరోక్షంగా తెలిపారు. జనసేన వర్గాలు మాత్రం పవన్ కామెంట్స్ కు కొత్త భాష్యం చెబుతున్నాయి. ప్రభుత్వ వ్యతిరేక ఓటు జనసేనకు వచ్చేలా చూస్తానని మాత్రమే పవన్ చెప్పాడంటున్నాయి. రాష్ట్రాన్ని విభజించిందన్న కారణంతో కాంగ్రెస్ పైన ప్రజలతో కసితో రగిలపోయారు. బీజేపీ పై పెద్దగా వ్యతిరేకత అప్పుడు లేదు. మోదీ ఇమేజ్ కు తిరుగులేదు. దీనికి తోడు విడిపోయిన రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగలిగింది చంద్రబాబు మాత్రమే అని నాడు జనం నమ్మారు. తెలంగాణకు పోటీగా ఏపీని అభివృద్ధి చేయగలిగింది చంద్రబాబు మాత్రమేనని విశ్వసించారు. అందుకే ఆరోజు కూటమి అధికారంలోకి వచ్చిందంటున్నారు విశ్లేషకులు. అంతేకాదు పవన్ కల్యాణ్ వల్ల నాడు ప్రత్యేకంగా టీడీపీకి ఒరిగిందేమీ లేదు. అలాగే వైసీపీ?కి నాడు జరిగిన నష్టం ఏమీ లేదనే చెప్పుకోవచ్చు. ఇక వైసీపీ అధినేత జగన్ యువకుడు కావడం, అవినీతి ఆరోపణలను ఎదుర్కొనడం వంటి కారణాలు కూడా 2014లో వైసీపీ ప్రభుత్వం ఏర్పడకపోవడానికి కారణంగా చెప్పాలి. విడిపోయిన రాష్ట్రాన్ని యువకుడైన జగన్ సమర్థంగా నడపలేడని అనేక మంది నాడు భావించారు. అయినా అప్పుడు కూడా వైసీపీకి అరవైకి పైగా స్థానాలు దక్కాయి. అంటే తీవ్రస్థాయిలో నాడు కూడా జగన్ పార్టీపై వ్యతిరేకత లేదని అర్థమయింది. కానీ ఇప్పుడు 2104లోని రాజకీయ పరిస్థితులు ఏపీలో ఉన్నాయని అనుకుంటే భ్రమే. 2019 ఎన్నికల్లో బీజేపీకి నోటా కంటే తక్కువ ఓట్లు వచ్చాయి. జనసేన కు వచ్చిన ఓట్లు కేవలం ఆరు శాతం మాత్రమే. తెలుగుదేశం పార్టీకి నలభై శాతానికి పైగా ఓట్లు సాధించింది. అయితే 2014 కంటే జగన్ పార్టీ ఇప్పుడు క్షేత్రస్థాయిలో బలంగా ఉంది. ఒకసారి అధికారంలోకి రావడంతో ఆ పార్టీ కంటూ ప్రత్యేక ఓటు బ్యాంకును ఏర్పరచుకున్నారు. కానీ వైసీపీ ప్రభుత్వంపై వ్యతిరేకత లేదని ఖచ్చితంగా చెప్పలేం. కొన్ని వర్గాలు జగన్ పాలన పట్ల అసంతృప్తిగానే ఉన్నారు. 2019 ఎన్నికల్లో గెలిచిన స్థానాలు రాకపోవచ్చు. కానీ 2014 కంటే వైసీపీ తన బలాన్ని మరింత పెంచుకుందనే చెప్పాలి. వాలంటీర్ వ్యవస్థ, కొత్త జిల్లాల ఏర్పాటు, ఆర్టీసీని ప్రభుత్వ సంస్థగా ప్రకటించడం, సంక్షేమ పథకాల అమలు వంటి వాటితో నాటికంటే జగన్ సర్కార్ బలంగా ఉందని మాత్రం చెప్పాలి. అంతే తప్ప 2014లో ఉన్నంత బలహీనంగా మాత్రం వైసీపీ లేదని చెప్పడంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు. ఇక 2014 తరహాలో మూడు పార్టీలు కలిసినా నష్టపోయేది చివరకు టీడీపీనేన్నది ఆ పార్టీ నేతలకూ తెలుసు. కొన్ని స్థానాలను చేజేతులా చేజార్చుకోవాల్సి వస్తుంది. పార్టీలో అసమ్మతి పెరిగి రెబల్స్ తో నష్టపోతారు. 2014లో జనసేన పోట ?చేయలేదు. కానీ ఇప్పుడు పోటీ చేస్తుంది. ముందుగా పొత్తు అంటే కొన్ని స్థానాలను టీడీపీ త్యాగాలు చేయాల్సి ఉంటుంది. కొన్ని వర్గాలను దూరం చేసుకుని మరీ పవన్ తో చేతులు కలపాల్సి ఉంటుందన్నది ఆ పార్టీ నుంచి వినిపిస్తున్న కామెంట్స్. తూర్పు, పశ్చిమ గోదావరి, కోస్తాంధ్ర ప్రాంత టీడీపీ నేతలు పవన్ తో పొత్తు కోరుకుంటున్నారు కానీ, మిగిలిన ప్రాంత సైకిల్ పార్టీ తమ్ముళ్లు ఒంటరిగా పోటీ చేయడమే మేలని భావిస్తున్నారు. పొత్తులతోనే గెలుపు సాధ్యమా? ఇలా 2014 లెక్కలకు, ఇప్పటికి గణాంకాలకు మధ్య పోలికే లేదు. రెండు పార్టీలు కలిస్తే అధికారంలోకి వస్తామనుకోవడం భ్రమే అవుతుందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అనేక సార్లు జరిగిన ఎన్నికల్లో స్పష్టమైన విషయాన్ని ఈ సందర్భంగా కొందరు గుర్తు చేస్తున్నారు. మహాకూటమిలు ఏర్పడినా మట్టికరిచారు. అందువల్ల పొత్తులతోనే విజయం ఎప్పటికీ దక్కదు. ప్రజలకు నమ్మకం కలగడం, ప్రస్తుత ప్రభుత్వంపై విపరీతమైన వ్యతిరేకత పెరిగితే ఆ గెలుపును ఎవరూ ఆపలేరు. మరీ వైసీపీపై జనంలో అంత వ్యతిరేకత ఉందా? లేదా? అన్నది రానున్న కాలంలో చూడాల్సి ఉంది.

# భట్రాజు పొగడ్తలు పద నిషేధంపైజీవో జారీ హర్షనీయం




నెల్లూరు గ్రామీణ . ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బట్రాజుల గౌరవాన్ని నిలబెట్టే విధంగా "భట్రాజు పొగడ్తలు" అనే పదాన్ని నిషేదించడం అభినందనీయమని

## .పేర్నపాటి శ్రీరామరాజు

ఆంధ్రప్రదేశ్ భట్రాజు సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్నపాటి శ్రీరామరాజు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ భట్రాజు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం నెల్లూరు బి.వి.నగర్ లోని కార్యాలయం నందు విలేకరుల సమావేశం జరిగింది. ఈసందర్భంగా శ్రీరామరాజు మాట్లాడుతూ భట్టు దీవెన బ్రహ్మదీవెన అని ఆర్యోక్తి. కవులుగా, కళాకారులుగా, అవధానులుగా, ఘనాపాటీలుగా అవపోషణ పట్టినటువంటి గొప్ప కులమైన భట్రాజు కులాన్ని కొందరు రాజకీయ నాయకులు, సినిమా, సీరియల్స్, సమావేశాల్లో ఇతరులు భట్రాజు పొగడ్తలు అని హేళన చేస్తూ, బట్రాజుల కులాన్ని మానసిక క్షోభకు కారణమవుతున్నారు. ఇటువంటి తరుణంలో ఆంధ్రప్రదేశ్ సి.ఎం. వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా భట్రాజు పొగడ్తలు అనే పదాన్ని నిషేదిస్తూ జీవో ఎం.ఎస్.60 జారీ చేసేందుకు కృషి చేసిన జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పాలగిరి అల్లూరు రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.జయరామరాజు, పి.కృష్ణ చైతన్య రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ ఆంధ్రాభవన్లో జగన్ జన్మదినోత్సవాలలో పాల్గొన్న ఎంపీ గురుమూర్తి



.నెల్లూరు జననేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఢిల్లీ ఆంధ్రాభవన్ లో ఘనంగా జన్మదిన సంబరాలను జరుపుకొన్నారు.. ఈ కార్యక్రమంలో సహచర పార్లమెంట్ సభ్యులతో కలిసి తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు రాష్ట్ర ఆగింది తో పాటు ప్రజాసంక్షేమం కోసం అనేక పథకాలను రూపొందించారని ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ముఖ్యంగా విద్యతోనే అన్ని రంగాలలో అభివృద్ధి సంక్షేమం సాధించగలరని నమ్మిన సీఎం వైఎస్ జగన్ నాణ్యమైన విద్యను అందించేందుకు తగిన సదుపాయాలను సమకూర్చడంలో ప్రాధాన్యత వహించారని పేర్కొన్నారు. నాడు నేడు కార్యక్రమాల ద్వారా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఆధునిక సదుపాయాలు కల్పించారని తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ సాధించాలంటే 2024 లోను రేఖాప ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు.

## గన్నవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గ ప్రమాణ స్వీకారం

గన్నవరం కృష్ణా జిల్లా గన్నవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గ ప్రమాణ స్వీకారం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వంశీ హజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల కేక్ ను అయన కట్ చేసారు. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఎమ్మెల్యే నివాళులర్పించారు. ఎన్టీఆర్ విగ్రహం పెట్టలేదా అని ఆరా తీసారు. ఈ ప్రమాణస్వీకారం కార్యక్రమానికి వైకాపా నేతలు, కార్యకర్తలు తక్కువ సంఖ్యలో హాజరు కావడం విశేషం. మార్కెట్ యార్డ్ కి వెళ్లే ప్రధాన రహదారి వెంట చెత్తాచెదారం కనిపించకుండా పంచాయతీ అదజకారుల పరదాలు కట్టారు.

# వైఎస్ఆర్ యూనివర్సిటీ లో ఘనంగా సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

## మెగా రక్తదాన శిబిరం

కడప డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ విశ్వవిద్యాలయం ముఖ ద్వారం వద్ద సీ.ఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 50వ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఇంఛార్జ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మునగాల సూర్య కళావతి, రిజిస్టర్ ప్రొఫెసర్ ఈ.సీ సురేంద్రనాథ్ రెడ్డి లు 50 కేజీల బారీ కేక్ ను కట్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. 100మందికి పైగా అధికారులు,అధ్యాపకులు, విద్యార్థులు రక్తదానం చేశారు. ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మునగాల సూర్య కళావతి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ కి వైఎస్ఆర్ పేరు పెట్టడం అది మన కడవ జిల్లా లో పెట్టడం గొప్ప వరమన్నారు. విద్యార్థులు అంటే ఆయన కు మక్కువ ఎక్కువ,ప్రేమ. నవంబర్ 15 నుండి ఒక నెల పాటు పుట్టిన వారందరినీ సేకరించి వారికి కొత్త కార్యక్రమాలు చేపిస్తు విద్యావవస్త లో నూతన వరవడులు తీసుకువచ్చిన సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు మన యూనివర్సిటీ లో జరుపుకోవడం గర్వకారణమ న్నారు. అలాగే ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఆధ్వర్యంలో మెగా రక్తదానం శిబిరం ఏర్పాటు చేశామన్నారు. పది మంది ప్రాణాలు కాపాడే గొప్ప కార్యక్రమం అన్నారు. రిజిస్టర్ ప్రొఫెసర్ ఈ.సీ సురేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా యూనివర్సిటీలో రక్తదానం శిబిరం ఏర్పాటు చేయడం చాలా సంతోషం అన్నారు. సమాజం లో ఊహించని విధంగా ప్రమాదాలు జరిగినప్పుడు,అలాగే గర్భిణులకు శస్త్ర చికిత్స సమయం లో రక్తం అవసరం అవుతుందని అటువంటి సమయానికి రక్తాని అందించేందుకు ఈ గొప్ప కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మేనేజర్ పొన్న రమేష్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది,అధ్యాపక,అధ్యపకేతర సిబ్బంది, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు



# గిలక బావులు గుర్తున్నాయా?

## గత చరిత్రకు తార్కాణం ఇవి



బద్వేలు , గిలక బావులు తెలుసా అని ఇప్పుడు ఎవరినైనా అడిగితే ఆశ్చర్యంగా చూస్తారు నేటి తరానికి అసలు ఏ మాత్రం తెలియదు అని చెప్పాలి గత చరిత్రకు తార్కారంగా నిలిచిన గిలకబావులు ఇప్పుడు భూతద్దం పెట్టి వెతికిన కనిపించవు గ్రామాల్లో అక్కడక్కడ కనిపించిన ఉపయోగంలో లేవని చెప్పాలి 5 దశాబ్దాల గతం వరకు ప్రజలు నీటి కోసం గిలక బావుల మీదే ఆధారపడి ఉండేవారు బావులకు ఉన్న గిలకలకు తాడు కట్టి వాటి ఆధారంతో నీళ్ల తోడుకునేవారు కానీ ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేవని చెప్పాలి సాంకేతిక పెరగడంతో అప్పట్లో బోరింగ్ లు వచ్చాయి ఆ తరువాత కొద్ది సంవత్సరాలకే ప్రతి వీధిలో కుళాయిలు వచ్చాయి క్రమేపి ఇవి గ్రామాలకు కూడా విస్తరించాయి ఆ తర్వాత మోటర్లు రావడంతో ప్రజలు వాటికి కనెక్షన్లు పెట్టుకొని నేరుగా ఇంటి లోపలికి నీళ్లు పట్టుకుంటున్నారు అప్పట్లో గిలక బావుల ద్వారా తెచ్చుకున్న నీటిని ప్రజలు అన్ని అవసరాలకు ఉపయోగించుకునేవారు ఇప్పుడు ఆ పరిస్థితులు లేవని చెప్పాలి మంచినీళు కూడా కొనుగోలు చేయవలసిన పరిస్థితులు ప్రజలకు ఏర్పడ్డాయి గతము తలుచుకొని నిట్టూర్పు విడవడమే అప్పటి తరానిది

# ఘనంగా జననేత 50వ జన్మదిన వేడుకలు



నందికొట్కూరు... డిసెంబర్ 21 సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి 50 వ జన్మదినం వేడుకలు నందికొట్కూరు పట్టణంలోజై కిసాన్ పార్కు నందు రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు, శాప్ చైర్మన్ శ్రీ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, 26వ వార్డు కౌన్సిలర్ మందడి వాణి సర్వమత ప్రార్థనలు నిర్వహించి వార్డు ప్రజలతో కలిసి కేక్ కటింగ్ చేసి జగన్ మోహన్ రెడ్డి గారికి జన్మదిన ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పట్టణంలోని కర్నూలు రోడ్డు బి.ఆర్.ఆర్ నగర్ లోని కోట జడ్.పి.హెచ్.యస్ స్కూలు నందు జగనన్న పచ్చతోరణం కార్యక్రమంలో భాగంగా... అటవీశాఖ వెలుగోడు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ యం.పట్టాభి, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ తహీర్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ జయరాజు ఆధ్వర్యంలో 15వ వార్డు కౌన్సిలర్ క్రిష్ణవేణమ్మ, మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి స్కూల్ ఆవరణంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ పై

### మున్సిపల్ ఛైర్మన్

అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ప్రజలు జై కొట్టే జననేత వైయస్ సీఎం జగన్మోహన్ రెడ్డి భగవంతుని ఆశీస్సులతో జనాధారణతో నిండు నూరేళ్లు జీవించి సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని జగన్మోహన్ రెడ్డి సేవలను కొనియాడారు.ఈ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు, కౌన్సిలర్ లు, వైసిపి నాయకులు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు ఎంపీపీ మురళి కృష్ణా రెడ్డి , మండల నాయకులు, కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ గఫార్ , మున్సిపల్ కౌన్సిలర్ లు , వార్డు ఇంచార్జ్ లు, వైసిపి ముఖ్య నాయకులు, బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి అభిమానులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం...

నందికొట్కూరు, డిసెంబర్ 22 నందికొట్కూరు నియోజకవర్గం మిడుతూరు మండలంలో జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా ఎమ్మెల్యే ఆర్థర్ ఆదేశాల మేరకు జన్మదిన వేడుకలను ఘనంగా సందర్భంగా బుధవారం నాడు మైనార్టీ మిడుతూరు మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆధ్వర్యంలో దాదాపుగా వందలాది మంది విద్యార్థులకు విద్యార్థినులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి కుట్టు మిషన్ కూడా పంపిణీ. కేక్ కట్ చేసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఈ ఇనాయతుల్లా మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రజల కోసం రాత్రి పగలు ప్రజల కోసం పనిచేస్తున్నారు తప్ప అతని సొంత విషయాల గురించి ఏనాడు పట్టించుకోలేదని. ఈరోజు మన అక్కచెల్లెమ్మలకు ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరుతున్నాయి అంటే మన జగన్మోహన్ రెడ్డి అని అనాలి.రేపు రాబోయే రోజుల్లో కూడా జగనన్న చెప్పింది చేయడు చేసి చూపిస్తాడని అని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పుల్లన్న. వెంకట్. రాజు. గోవర్ధన్. రామ సుబ్బారెడ్డి. దేవనూరు షరీఫ్ పాల్గొన్నారు.



# సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా భారీగా సంబరాలు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్న వైసీపీ సీనియర్ నాయకుడు జగన్మోహన్ రెడ్డి




ఎమ్మిగనూరు, ఎమ్మిగనూరు పట్టణంలో మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే "ఎర్రకోట చెన్నకేశవరెడ్డి" గారు, నియోజకవర్గ సీనియర్ నాయకుడు "ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి" గారి ఆధ్వర్యంలో పట్టణంలోని వైయస్సార్ సర్కిల్ నందు వైయస్సార్ విగ్రహానికి గజమాల వేసి ఘన నివాళులు అర్పించిన "ఎర్రకోట జగనన్న" గారు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేసినారు. అనంతరం ర్యాలీగా వెళ్ళుతు మున్సిపల్ ఓపెన్ థియేటర్ నందు ముగ్గుల పోటీలు ప్రారంభించారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదానం చేసిన వారికి ఓరేంజ్ జున్స్ ను అందజేశారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాల యందు ఉన్న రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కెయస్. రఘు, వైస్ చైర్మన్ డి. నజీర్ ఆహ్మద్, జిల్లా వక్ఫ్ బోర్డు ఉపాధ్యాక్షులు రియాజ్ ఆహ్మద్, పట్టణ అధ్యక్షుడు బుట్టా రంగయ్య, ప్రధాన కార్యదర్శి బసరకొడు వీరేంద్ర, కోశాధికారి తారా రాజశేఖర్, అధికార ప్రతినిధి కె. సునీల్ కుమార్, టౌన్ బ్యాంక్ చైర్మన్ యూకె రాజశేఖర్, కో ఆపరేటివ్ స్టోర్ చైర్మన్ షబ్బీర్ ఆహ్మద్, జిల్లా సమస్య అధ్యక్షురాలు హేమలత, కౌన్సిలర్లు, ఇన్ చార్జ్లు, జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్లు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపక్షపతి.. జగన్

నందికొట్కూరు, డిసెంబర్ 22 మన రాష్ట్ర ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజా పక్షపాతి అని నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి. చికెన్ గఫార్. మున్సిపల్ కౌన్సిలర్లు ఈ సందర్భంగా నందికొట్కూరు పట్టణంలో జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను పండుగ వాతావరణం ఎలా తలపించాయి. ఎక్కడ చూసినా నిరుపేదలకు. వృద్ధులకు. పిల్లలకు. హాస్పిటల్లో హాస్పిటల్లో పళ్ళు రకరకాల ఎవరికి తోచిన వారి విధంగా పంచిపెట్టారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు మరియు రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శ్రీ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఆదేశాల మేరకు నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ శ్రీ దాసి సుధాకర్ రెడ్డి గారి సూచనల మేరకు మారుతి నగర్ వార్డు కౌన్సిలర్ శ్రీ లాలూ ప్రసాద్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి 50వ జన్మదిన వేడుకలను మారుతి నగర్ కాలనీలో అట్టహాసంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఎంతో సుభిక్షంగా సుసంపన్నంగా పేదల జీవితాల్లో వెలుగులు నింపే విధంగా అనేక సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసి రాష్ట్రాన్ని అభ్యున్నత మార్గంలో నడిపిస్తున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని వారు కోరుకున్నారు. ఏడో వార్డ్ కౌన్సిలర్ నాయక్ ఆధ్వర్యంలో భారీ పెద్ద కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్లా. షమీవుల్లా. చికెన్ ఆసిఫ్. జావిద్. మహబూబ్ బాషా. మధు. బాబు. లడ్డు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు మధుసూదన్ రెడ్డి, ముచ్చుమరి భాష, ఏసేపు, చరణ్ తేజ, రబ్బానీ, గంగాధర్ గౌడ్, కిరణ్, గౌండ బాషా, మద్దిలేటి, ప్రభాకర్, అశోక్, బాషా, రియాజ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# నయనతార 'కనెక్ట్' మూవీకి బిగ్ షాక్!




లేడీ సూపర్ స్టార్ నయనతార గత కొంత కాలంగా కాన్సెప్ట్ ఓరియెంటెడ్ సినిమాకే ప్రాధాన్యతనిస్తూ వస్తోంది. సరికొత్త కథ కథనాలతో రూపొందుతున్న సినిమాల్లో నటిస్తూ తనదైన ప్రత్యేకతని చాటుకుంటుకుంటోంది. నటించిన లేటెస్ట్ హారర్ థ్రిల్లర్ 'కనెక్ట్'. అశ్విన్ శరవణన్ ఈ మూవీకి దర్శకత్వం వహించాడు. రౌడీ పిక్చర్స్ బ్యానర్ పై నయనతార భర్త దర్శకుడు విఘ్నేష్ శివన్ ఈ హారర్ థ్రిల్లర్ ని నిర్మించాడు. బాలీవుడ్ ప్రముఖ క్యారెక్టర్ ఆర్టిస్ట్ అనుపమ్ ఖేర్ సత్యరాజ్ వినయ్ రాయ్ హనీయా నఫీజ్ కీలక పాత్రల్లో నటించారు.డిసెంబర్ 22న ఈ మూవీని తమిళ తెలుగు భాషల్లో భారీ స్థాయిలో రిలీజ్ చేయాలని ప్లాన్ చేశారు. హాలీవుడ్ సినిమాల ఫార్మాట్ లో ఈ మూవీ నిడివిని కేవలం 90 నిమిషాలకు కుదించారు.అంతే కాకుండా నిడివి తగ్గడంతో సినిమాకు ఇంటర్వెల్ లేకుండా కంటిన్యూగా ఎండ్ వరకు ప్రదర్శించబోతున్నారు. ఇదే ఇప్పుడు నయనతార సినిమాకు పెద్ద ఇబ్బందికరంగా మారినట్టుగా తెలుస్తోంది. హాలీవుడ్ సినిమాలు 3 గంటలకు నిడివికి పైనే వుంటున్న ఈ రోజుల్లో నయన సినిమా కేవలం గంటా 30 నిమిషాలే వుండటం గమనార్హం.ఇదే ఇప్పుడు తమిళనాట ఈ మూవీకి పెద్ద ఇబ్బందికరంగా మారినట్టుగా తెలుస్తోంది. నిడివి కారణంగా అసలు విరామమే లేకుండా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ మూవీకి ఎగ్జిబిటర్లు సపాక్ ఇచ్చినట్టుగా చెబుతున్నారు. తమిళనాడులోని థియేటర్ల యజమానులు ఈ మూవీని ప్రదర్శించడానికి ముందుకు రాకపోవడం పలువురిని షాక్ కు గురిచేస్తోంది. తమిళనాట లేడీ సూపర్ స్టార్ అనిపించుకుంటున్న నయనతార సినిమాకు ఇలాంటి పరిస్థితి ఏంటని అంతా అవాక్కవుతున్నారు.ప్రతీ సినిమాకు ఇంటర్వెల్ వుంటేనే థియేటర్ సిబ్బందికి ఎంతో కొంత ఆదాయం వుంటుంది. ఇంటర్వెల్ సమయంలో అమ్మే కూల్ డ్రింక్స్ చిరు తిళ్లకు ఈ సినిమా గండి కొట్టేలా వుందని పలువురు థియేర్స్ ఓనర్స్ చిత్ర బృందానికి తెలిపినట్టుగా చెబుతున్నారు. ఈ విషయంలో పునరాలోచించుకుని ఇంటర్వెల్ వుండేలా ప్లాన్ చేయాలని మేకర్స్ తో చర్చిస్తున్నారట. ఇదిలా వుంటే తెలుగులో ఈ మూవీకి పెద్దగా బజ్ లేకపోయినా థియేటర్ల నుంచి ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం కాలేదు.ఈ నేపథ్యంలో ఈ మూవీతో పాటు డిసెంబర్ 23న రవితేజ 'ధమాకా' రిలీజ్ అవుతోంది. ఈ మూవీకి భారీ స్థాయిలో బజ్ క్రియేట్ అయింది. ఇక విశాల్ నటించిన 'లాఠీ'కి కూడా తమిళ తెలుగు భాషల్లో మంచి బజ్ వుంది. అలాగే హీరో నిఖిల్ తో గీతా ఆర్ట్స్ 2 సుకుమార్ రైటింగ్స్ నిర్మిస్తున్న '18 పేజెస్' మూవీకి కూడా భారీ క్రేజ్ వుంది. ఈ మూవీ డిసెంబర్ 23న రిలీజ్ కాబోతోంది. అయితే నయనతార 'కనెక్ట్' సినిమాకు థియేటర్స్ లేవు.. బజ్ అంతగా లేకపోవడం గమనార్హం.

# సుకుమార్ రాసిన పాత్రలో నేను.. 18 పేజెస్ ఈవెంట్ లో నిఖిల్ ఎమోషనల్..!




సుకుమార్ కథతో సూర్య ప్రతాప్ డైరెక్షన్లో తెరకెక్కిన సినిమా 18 పేజెస్. నిఖిల్ అనుపమ పరమేశ్వరన్ జంటగా నటించిన ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కి ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ గెస్ట్ గా వచ్చారు. కార్తికేయ 2 తో నేషనల్ వైడ్ గా సెన్సేషనల్ హిట్ అందుకున్న నిఖిల్ ఈసారి 18 పేజెస్ అనే మరో అద్భుతమైన సినిమాతో రాబోతున్నారు. ఇక ఈ ఈవెంట్ లో భాగంగా నిఖిల్ చాలా ఎమోషనల్ గా మాట్లాడారు. తన సినిమా ఈవెంట్ కి అల్లు అర్జున్ రావడం అద్భుతంగా ఉందని అన్నారు.కార్తికేయ 2 సినిమా అంత గొప్ప సక్సెస్ అవడానికి రెండు టీం లు కారణమని. అందులో ఒకరు రాజమౌళి తీసిన బాహుబలి ఫ్రాంచైజ్ లు కాగా.. మరొకటి సుకుమార్ అల్లు అర్జున్ తీసిన పుష్ప. ఆ రెండిటి వల్లే పాన్ ఇండియా లెవల్లో తెలుగు సినిమాల మార్కెట్ పెరిగింది. ఆ దారిలోనే కార్తికేయ 2 కూడా సక్సెస్ అయ్యిందని అన్నారు. ఇక 18 పేజెస్ సినిమాకు మీడియా ప్రోత్సాహం బాగుందని.. ఈ ఏడాది కార్తికేయ 2 సక్సెస్ అవడం గొప్ప విషయం కాగా.. 18 పేజెస్ కూడా మరో హిట్ అందిస్తుందని అన్నారు.2022 తనకు బాగా కలిసి వచ్చినట్టు చెప్పిన నిఖిల్ ఇదే ఏడాది తన తండ్రిని కోల్పోయానని అన్నారు. ఆ టైం లో అల్లు అరవింద్ గారు తనకు సపోర్ట్ గా ఉన్నారు. తనలాంటి ఎంతోమందికి పరిశ్రమలో ఫాదర్ ఫిగర్ లా అల్లు అరవింద్ గారు ఉంటున్నందుకు థాంక్స్ అని అన్నారు.18 పేజెస్ డైరెక్టర్ సూర్య ప్రతాప్ గురించి మాట్లాడుతూ ఒక సినిమా కోసం 3 ఏళ్లు పనిచేయడం చాలా కష్టమని.. ఈ 3 ఏళ్లు ఓ బేబీలా ఈ సినిమాని చూసుకున్నారని. అతని డెడికేషన్ కి హ్యాట్సాఫ్ అన్నారు నిఖిల్. సుకుమార్ చేసిన ఆర్య సినిమా తను చాలా సార్లు చూశానని.. తన ఫ్రెండ్స్ ని కూడా తీసుకెళ్లానని. అలాంటి సుకుమార్ గారు రాసిన కథ తన దగ్గరకు వస్తే అది నా అదృష్టంగా భావిస్తున్నా. ఆయన రాసిన పాత్రలో తాను నటించడం లక్కీ అంటున్నారు నిఖిల్.సినిమా మీద చాలా నమ్మకం ఉందని. డిసెంబర్ 23న ఈ సినిమా తప్పకుండా మీ అందరిని అలరిస్తుందని అన్నారు నిఖిల్. కార్తికేయ 2 తో పనిచేసిన అనుపమ ఈ సినిమాతో పనిచేయడం బాగుందని. ఈ సినిమాతో ఆమె ప్రేమలో మళ్లీ ఆడియన్స్ పడతారని అన్నారు. ఇక సినిమా ఈవెంట్ కి వచ్చిన అల్లు అర్జున్ కి స్పెషల్ థ్యాంక్స్ చెప్పారు నిఖిల్. ఇందాక ఎస్.కె.ఎన్ చెప్పినట్టు అల్లు అర్జున్ ఆర్మీ పాన్ ఇండియా కాదు పుష్ప 2 తో పాన్ వరల్డ్ ఏర్పడుతారని అన్నారు. బన్నీ వాసు గురించి కూడా చెబుతూ డిస్ట్రిబ్యూటర్ నిర్మాత అయ్యారు ఆయన డైరెక్టర్ గా కూడా అయితే బాగుంటుందని అన్నారు.

# పుష్ప 2.. బన్నీలో ఈ తేడా గమనించారా?



స్టైలిష్ స్టార్ నుంచి ఐకాన్ స్టార్ గా మారిపోయిన అల్లు అర్జున్ పుష్ప 1 సినిమాతో ఎలాంటి ఫలితాన్ని అందుకున్నాడో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఆ సినిమా అందించిన విజయంతో ఇప్పుడు అతను దేశవ్యాప్తంగా క్రేజ్ అందుకుంటున్నాడు. ఆ సినిమా సాధించిన రికార్డులతో ఇప్పుడు సెకండ్ పార్ట్ ను అంతకుమించి అనేలా తెరపైకి తీసుకురాబోతున్నారు. అయితే పుష్ప సెకండ్ పార్ట్ కు సంబంధించిన అనేక రకాల విషయాలు ఇదివరకే అభిమానుల్లో కొంత కన్ఫ్యూజన్ కు గురిచేసాయి.అంతేకాకుండా అందులోని కొన్ని డైలాగ్స్ కూడా సోషల్ మీడియాలో లీకైన విషయం తెలిసిందే. ఇప్పటికే షూటింగ్ అయితే కేవలం ఐదు రోజులు మాత్రమే జరిగింది. ఇంకా చాలా షూటింగ్ పూర్తి చేయాల్సి ఉంది అని సుకుమార్ కూడా 18 పేజెస్ ప్రీ రిలీజ్ ఈవెంట్లో క్లారిటీ ఇచ్చాడు. అయితే తప్పకుండా మాత్రం సినిమా అంతకుమించి అనేలా ఉంటుంది అని ఈసారి తగ్గేదేలే అంటూ అల్లు అర్జున్ సైతం అదే తరహాలో పుష్ప 2 అప్డేట్ అయితే ఇచ్చాడు.ఇక పుష్ప 2 సినిమాలో అల్లు అర్జున్ మొత్తం డిఫరెంట్ గెటప్ లో కనిపించబోతున్నట్లు అర్థమవుతుంది. ఎందుకంటే పుష్ప ఫస్ట్ పార్ట్ లో హెయిర్ స్టైల్ విషయంలో బన్నీ కాస్త డిఫరెంట్ గా కనిపించాడు. అయితే ఈసారి జుట్టు ఇంకాస్త ఎక్కువగా ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకున్నట్లుగా తెలుస్తోంది. 18 పెజెస్ ఈవెంట్ లో అల్లు అర్జున్ న్యూ లుక్ అయితే చాలా అద్భుతంగా ఉంది ఇక.అందులో హెయిర్ ఎక్కువగా ఉండడంతో సుకుమార్ మరింత డిఫరెంట్ గా చూపించబోతున్నట్లు కూడా క్లారిటీ వచ్చేసింది. ఇక అందుకు సంబంధించిన ఫోటోలు కూడా ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. ఇక పుష్ప 2 సినిమాను వచ్చే ఏడాది చివరలో లేదా 2024 లో సమ్మర్లో ప్రేక్షకుల ముందుకు తీసుకురావచ్చు అని టాక్ అయితే వినిపిస్తోంది. మరి ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనాలను క్రియేట్ చేస్తుందో చూడాలి.

# పాక్‌ను చిత్తు చేసిన ఇంగ్లండ్.. కోహ్లి రికార్డు సమం చేసిన స్టోక్స్.. అరుదైన జాబితాలో చోటు



సొంతగడ్డపై పాకిస్తాన్‌కు ఘోర పరాభవాన్ని మిగిల్చి ఇంగ్లండ్ జట్టు చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే.కరాచీలో మంగళవారం ముగిసిన మూడో టెస్టులో బెన్ స్టోక్స్ బృందం ఆతిథ్య పాక్‌ను 8 వికెట్ల తేడాతో ఓడించింది. కాగా స్వదేశంలో ఇలా క్లీన్‌స్వీప్ కావడం పాక్ టెస్టు క్రికెట్ చరిత్రలో ఇదే తొలిసారి.అదే విధంగా.. సొంతగడ్డపై వరుసగా నాలుగు టెస్టులు ఓడినమొదటి పాకిస్తాన్ కెప్టెన్ కూడా బాబర్ ఆజంకావడం విశేషం. ఇలా మూడో టెస్టుతో పాక్ ఖాతాలో చెత్త రికార్డులు నమోదు కాగా.. ఇంగ్లండ్ సారథి బెన్ స్టోక్స్ మాత్రం అరుదైన జాబితాలో చోటు దక్కించుకున్నాడు. టీమిండియా విజయవంతమైన టెస్టు కెప్టెన్‌గా పేరొందిన విరాట్ కోహ్లి రికార్డును సమం చేశాడు.జో రూట్ తర్వాత ఇంగ్లండ్ టెస్టు పగ్గాలు చేపట్టిన స్టోక్స్.. జట్టును విజయపథంలో నడుపుతున్న విషయం తెలిసిందే. కోచ్ బ్రెండన్ మెకల్లమ్‌తో కలిసి సంప్రదాయ క్రికెట్‌లోనూ దూకుడైన ఆటకు మారు పేరుగా జట్టును మార్చి మెరుగైన ఫలితాలు రాబడుతున్నారు.ఈ క్రమంలో పాక్‌తో మూడో టెస్టులో ఇంగ్లండ్ గెలవడంతో ఈ ఏడాది స్టోక్స్ ఖాతాలో 9(ఆడిన 10 మ్యాచ్‌లలో) విజయాలు చేరాయి. తద్వారా క్యాలెండర్ ఇయర్‌లో ఈ ఘనత సాధించిన టెస్టు కెప్టెన్ల జాబితాలో స్టోక్స్ చోటు సంపాదించాడు. ఈ ఫీట్ నమోదు చేసిన ఏడో సారథిగా నిలిచాడు.అంతకుముందు గ్రేమ్ స్మిత్(సౌతాఫ్రికా), రిక్కీ పాంటింగ్(ఆస్ట్రేలియా), స్టీవ్ వా(ఆస్ట్రేలియా), మైకేల్ వాన్(ఇంగ్లండ్), క్లైవ్ లాయిడ్(వెస్టిండీస్), విరాట్ కోహ్లి(ఇండియా) ఈ ఘనత సాధించారు.సొంతగడ్డపై ఓటమి తప్పలేదుపాకిస్తాన్‌తో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌ను ఇంగ్లండ్ 3-0తో సొంతం చేసుకుంది. చివరి టెస్టులో గెలుపు కోసం మ్యాచ్ నాలుగో రోజు మంగళవారం ఇంగ్లండ్ మరో 55 పరుగులు చేయాల్సి ఉండగా... 11.1 ఓవర్లలో లక్ష్యాన్ని అందుకుంది. రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 2 వికెట్ల నష్టానికి 170 పరుగులు చేసింది. బెన్ డకెట్ (82 నాటౌట్; 12 ఫోర్లు), బెన్ స్టోక్స్ (35 నాటౌట్; 3 ఫోర్లు) మూడో వికెట్‌కు అభేద్యంగా 73 పరుగులు జోడించి ఆటను ముగించారు.సిరీస్‌లోని తొలి టెస్టులో 74 పరుగులతో, రెండో టెస్టులో 26 పరుగులతో ఇంగ్లండ్ విజయం సాధించింది. హ్యారీ బ్రూక్ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'... 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్'గా నిలిచాడు. జట్టులో ఇద్దరు సీనియర్ పేసర్లు అండర్సన్, స్టువర్ట్ బ్రాడ్ లేకుండా 2007 తర్వాత ఇంగ్లండ్ గెలిచిన తొలి మ్యాచ్ ఇదే కావడం విశేషం.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**